

అమరజీవి అప్పారి

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 2 సంచిక - 3 కృష్ణా/విజయవాడ మార్చి - 2020 పేజీలు -44 రూ.15.00



- CPS రద్దు చేయాలి
- PRC ప్రకటించాలి
- DA బకాయిలు చెల్లించాలని

# గళమెత్తిన ఉపాధ్యాయులు

# మార్చి 3వ తేదీన ర్యాలీలు - బహిరంగ సభల దృశ్యాలు







తూర్పుగోదావరి జిల్లా కాకినాడ






పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు







గుంటూరు






చిత్తూరు







కృష్ణా జిల్లా మచిలీపట్నం







కర్నూలు

# ఐక్యఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక



## సంపాదక వర్గం

**టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు**
సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
**పొక్కిరెడ్డి బాబురెడ్డి**
**షేక్ సాబ్జీ**
**సిహెచ్.శ్రీహరి**
**పి.రమణారెడ్డి**


## ఈ సంచికలో...


| | | |
|---|---|---|
| జాతీయం-అంతర్జాతీయం | - | 4 |
| ఏ.వి.ఎస్. జ్ఞాపకాలు | - | 5 |
| సమస్యల సాధన కోసం .... | - | 6 |
| ఇది అందరి మాట | - | 7 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - | 8 |
| ఈ - సర్వీసు రిజిష్టర్ | - | 9 |
| పిల్లలు ప్రదర్శన వస్తువులు కాదు? | - | 11 |
| ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలు..... | - | 12 |
| కదం తొక్కిన ఉపాధ్యాయులు | - | 15 |
| పోస్ట్ కార్డు క్యాంపెయిన్ | - | 20 |
| ప్రశ్నోత్తరాలు | - | 23 |
| సదస్సులు - సమావేశాలు | - | 26 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - | 34 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - | 35 |



| | | |
|---|---|---|
| దశాబ్ధిచందా : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా : | ₹ | 650-00 |
| సం॥ చందా : | ₹ | 150-00 |
| విడిప్రతి : | ₹ | 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్యఉపాధ్యాయ**
యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com


# సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోంది. నవరత్నాలను అమలు చేసామని, మానిఫెస్టోలో 90% అమలు చేసామని, వాగ్ధానాలు చేయని అంశాలను కూడా నెరవేర్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకొంటోంది. కాని ఈ రాష్ట్రంలో ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గం కూడా ఉందనే విషయాన్ని కావాలనే విస్మరించినట్లు అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన నెలలోపు సిపిఎస్ రద్దు చేస్తామని, పాదయాత్ర సందర్భంగాను, మానిఫెస్టోలోను, ప్రమాణ స్వీకారం సందర్భంలోను ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. కమిటీలతో కాలయాపన చేయడం మినహా చేసిందేమీలేదు. సకాలంలో మెరుగైన పిఆర్‌సి అమలు చేస్తామని మానిఫెస్టోలో చేర్చారు. కాని పిఆర్‌సి కమిటీ రిపోర్టు తీసుకోడానికి ప్రభుత్వం ముందుకు రావడం లేదు. 2018 జులై నుండి మూడు విడతల డిఏ విడుదల చేయాల్సివుంది. ఈ విషయం గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్న దాఖలాలు కనపడటం లేదు.

ఈ క్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులలో తీవ్ర అసంతృప్తి నెలకొనివుంది. ఈ అసంతృప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళే బాధ్యత యుటియఫ్ తలకెత్తుకుంది. సిపిఎస్ రద్దు చేయాలి - పాత పెన్షన్ పునరుద్ధరించాలి, పిఆర్‌సి అమలు చేయాలి, డిఏ బకాయిలు చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ కార్డు క్యాంపెయిన్ నిర్వహించింది. లక్షలాదిమంది ఉపాధ్యాయులు కార్డు క్యాంపెయిన్‌లో పాల్గొనడం ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని తెలియజేస్తోంది.

కొనసాగింపుగా మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రాలలో ర్యాలీ-బహిరంగ సభలు నిర్వహించింది. వేలాదిమంది ఉపాధ్యాయులు సెలవు పెట్టి మరీ జిల్లా కేంద్రాలలో యుటియఫ్ జెండాలతో కదం తొక్కారు. పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, యుటియఫ్ నాయకత్వం శ్రేణులను ఉత్తేజపరిచారు. ముఖ్యంగా యువకులు, మహిళా ఉపాధ్యాయినిలు పెద్ద సంఖ్యలో హాజరవటం విశేషం.

బదిలీల విషయంలోను ప్రభుత్వ వైఖరి అలాగే వుంది. గత వేసవి సెలవులలో ఉద్యోగులకు బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం ఉపాధ్యాయులకు మాత్రం మొండి చేయిచూపింది.

విద్యారంగంలో మార్పులు తీసుకొస్తున్నామని, ప్రభుత్వ విద్యను బలపేతం చేయడమే లక్ష్యమని చెబుతున్న ప్రభుత్వం ఆ రంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం చేయక పోతే లక్ష్యాలను చేరుకోలేదని గమనించాలి. విద్యారంగంలో తీసుకొస్తున్న మార్పులలో కూడా ఉపాధ్యాయుల భాగస్వామ్యం లేకపోవటం విద్యారంగానికి చేటు కలిగించే అంశమే.

ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్య అలాగేవుంది. మున్సిపల్ టీచర్ల పిఎఫ్, ఎయిడెడ్ టీచర్ల హెల్త్‌కార్డులు తదితర సమస్యలు అలాగే వున్నాయి. రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నాయి. 2018 డిఎస్‌సి అమలుకు నోచుకోలేదు. అనేక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా నడుస్తున్నాయి. అమ్మఒడి, నాడు-నేడు, మధ్యాహ్న భోజనం నిత్యం యాప్‌లలో అప్‌లోడ్ చేయడం వంటి బోధనేతర పనులతో ఉపాధ్యాయులు సతమతమవుతున్నారు. కనీసం విద్యావాలంటీర్లను ఇచ్చే ప్రక్రియ కూడా చేపట్టటం లేదు. ఇంకా అనేక సమస్యలు అలాగే వున్నాయి. ఒక్క సమస్యకూడా పరిష్కారంకావడం లేదు. ఇన్ని సమస్యల మధ్య ప్రభుత్వ విద్యారంగం ఏ విధంగా పటిష్టమవుతుందో ప్రభుత్వమే చెప్పాలి.

ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యల పరిష్కారం కొరకు చొరవచూపాలి. ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారా అనేక సమస్యలు పరిష్కారం చేసుకోవచ్చు. ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నం ప్రారంభిస్తుందని, ముందడుగు వేస్తుందని ఆశిద్దాం. లేకుంటే పోరాటాలే శరణ్యం.

PRINTED AND PUBLISHED BY **POKKIREDDI BABU REDDY**, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. **EDITOR : T.S.L.N.MALLESWRA RAO.**



# జాతీయం అంతర్జాతీయం

### పింఛను సంస్కరణల్లో వివాదాస్పద అంశాల తొలగింపు

ఫ్రాన్స్‌లో పెద్దయెత్తున ఆందోళనలకు దారితీసిన అంశాల్లో ఒకటైన పింఛను సంస్కరణల్లో వివాదాస్పద అంశాలను కొన్నిటిని మారుస్తున్నట్లు ఫ్రెంచ్ ప్రధాని ఎడ్వర్డ్ ఫిలిప్పీ ప్రకటించారు.

పింఛను చట్టానికి ప్రతిపక్షాలు 41వేలకు పైగా సవరణలను ప్రతిపాదించాయి. నయా ఉదారవాద విధానాల్లో భాగంగా ఫ్రెంచ్ ప్రభుత్వం ఏకపక్షంగా గత ఏడాది డిసెంబరులో తీసుకొచ్చిన పింఛను సంస్కరణలను ప్రకటించినప్పటి నుంచి సమ్మెలు, నిరసనల తో ఫ్రాన్స్ అట్టుడుకుతోంది. పింఛను సంస్కరణలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఫ్రాన్స్‌లో పెద్దయెత్తున సమ్మె, నిరసనలు జరిగాయి. వామపక్షాలు, కొన్ని ఇతర ప్రతిపక్ష పార్టీలు ఫ్రెంచ్ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం తెస్తామని ఇప్పటికే ప్రకటించాయి.

### శ్రీలంకలో ఉపాధ్యాయుల సమ్మె

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న వేతన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శ్రీలంకలోని దాదాపు 2 లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు గత ఫిబ్రవరిలో సమ్మె నిర్వహించారు. పని పరిస్థితులను మెరుగుపరచాలని, ఉచిత విద్యుత్‌పై ప్రభుత్వ దాడులకు ముగింపు పలకాలని కూడా ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. పలు ఉపాధ్యాయ సంఘాలు కూటమిగా ఏర్పడి సమ్మెకు పిలుపునిచ్చాయి.

### అమెరికాలో పెరుగుతున్న సమ్మెలు

అమెరికాలో ఇది వరకెన్నడూ లేని రీతిలో గత సంవత్సరం కార్మికవర్గ పోరాటాలు పెరిగాయని అమెరికా ఫెడరల్ లేబర్ స్టాటిస్టిక్స్ బ్యూరో (బిఎల్ఎస్) వెల్లడించింది. ఈ మేరకు అది ఒక నివేదిక విడుదల జేసింది. ఆ నివేదిక ప్రకారం గత ఏడాది వెయ్యి, అంతకు మించి కార్మికులున్న ఫ్యాక్టరీల్లో 25 సమ్మెలు జరిగాయి. ఇందులో పది సమ్మెలు 20 వేలు, అంతకు మించి కార్మికులున్న పని ప్రదేశాల్లో జరిగాయి.

### అమెరికాలో జిల్లా జడ్జిగా ప్రవాస భారతీయురాలు

భారత సంతతికి చెందిన సరితా కోమటి రెడ్డిని అమెరికా డిస్ట్రిక్ట్ కోర్ట్ ఫర్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ జడ్జిగా నామినేట్ చేస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించారు. అమెరికా న్యాయవ్యవస్థలోని వివిధ విభాగాల్లో పనిచేసిన సరితా కోమటిరెడ్డి ప్రస్తుతం అమెరికన్ అటార్నీ ఆఫీస్ ఫర్ ఈస్ట్రన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ జనరల్ క్రైమ్స్ డిప్యూటీ చీఫ్‌గా పనిచేస్తున్నారు.

### కట్,కాపీ, పేస్ట్ రూపకర్త ల్యారీ టెస్లర్ అస్తమయం

కంప్యూటర్‌లో విరివిగా వినియోగించే 'కట్, కాపీ, పేస్ట్' ఆవిష్కర్త.. జిరాక్స్‌లో ఎన్నో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చిన ల్యారీ టెస్లర్‌మృతి చెందారు. 74 ఏండ్ల వయసులో మృతి చెందిన టెస్లర్ సుదీర్ఘకాలం జిరాక్స్‌పైనే పరిశోధనలు చేశారు. అందులో అద్భుత ప్రావీణ్యం సాధించారు. 'కట్, కాపీ, పేస్ట్' కమాండ్‌లను రూపొందించి.. వాటిపై విస్తృత ఆవిష్కరణలు చేశారు.విస్తృతంగా ఉండే సమాచారంలో మనకు కావాల్సినది సులభంగా వెతుక్కునేలా, మార్పులు చేర్పులు చేసుకునేందుకు వీలుండేలా రూపొందించిన 'ఫైండ్, రీప్లేస్' కమాండ్లను కూడా ఈయనే సృష్టించాడు.

### ఫిబ్రవరిలో అత్యధిక నిరుద్యోగిత

దేశంలో నిరుద్యోగిత రేటు ఫిబ్రవరిలో 7.78 శాతానికి చేరుకుంది. గత ఏడాది అక్టోబర్ నుండి ఇదే అత్యధికం. జనవరిలో 7.16 శాతంగా నిరుద్యోగిత రేటు నమోదైంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సిఎంఐఇ) విడుదల చేసిన నివేదికలో ఈ సమాచారం వెల్లడైంది.

### గడువు కన్నా ముందే ప్రారంభించిన బిజెపి ప్రభుత్వం



ఎస్.పి.మనోహర్ కుమార్
ప్రధానకార్యదర్శి,కృష్ణా జిల్లా

జాతీయ జనాభా రిజిస్టర్(ఎన్‌పిఆర్), జనగణన (సెన్సెస్)లపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా, ఆందోళనల్లో ప్రజలు చచ్చిపోతున్నా ఉత్తర ప్రదేశ్‌లోకి బిజెపి సర్కార్ వెనక్కి తగ్గడం లేదు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఎన్‌పిఆర్ అమలు చేయాలనే ఉత్తర్వులు ఉన్నప్పటికీ అప్పుడే ఆ ప్రక్రియను ప్రారంభించింది. లక్నో డివిజన్ పరిధిలో ఉన్న ఆరు జిల్లాల్లో ఎన్‌పిఆర్, సెన్సెస్‌లను రూపొందించే ప్రక్రియను ప్రారంభించారు. మొదటి విడత మే 16న మొదలై 45 రోజుల్లో పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ ప్రక్రియల్లో పాల్గొనని వారిపై సెన్సెస్ చట్టం–1948లోని సెక్షన్ 11 ప్రకారం కేసు నమోదు చేస్తామని, మూడేళ్ల వరకూ గరిష్ట జైలు శిక్ష లేదా రూ.వెయ్యి జరిమానా పడుతుందని పాండే అన్నారు.

### 400 మంది బీహార్ ఉపాధ్యాయుల సస్పెన్షన్

పర్మినెంట్ టీచర్లతో సమానంగా వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 17 నుంచి సమ్మె చేస్తున్న కాంట్రాక్టు స్కూలు ఉపా ధ్యాయులు 400 మందిని సమ్మె చేస్తున్నట్లు బీహార్ ప్రభుత్వం శనివారం ప్రకటించింది. క్లాస్ 12 పరీక్ష పేపర్లను వాల్యుయేషన్ చేసేందుకు విధుల్లో చేరకపోవడంతో క్రమశిక్షణా రాహిత్యంగా పరిగణిస్తూ చాలామంది ఉపాధ్యాయులపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 3.5 లక్షల మంది ఉపాధ్యాయులు సమ్మె చేస్తున్నారు.

### 2 లక్షలకు పైగా నిర్మించిన కేరళ ప్రభుత్వం

ఒక వైపు పేదరికాన్ని దాచేందుకు బిజెపి అభివృద్ధికి మోడల్‌గా చెప్పుకునే గుజరాత్ రాష్ట్రంలో ప్రధాని మోడీతో ఇతర నేతలు గోడలు కడుతుంటే కేరళలోని వామపక్ష ప్రభుత్వం పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పేదలకు, నిర్వాసితులకు 'ఇళ్ల నిర్మాణం'తో పండుగ చేస్తోంది. విడతల వారీగా ఇప్పటి వరకూ ప్రభుత్వం 2,14,762 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. తిరువనంతపురం పట్టణంలో నిర్వహించిన ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం 2016లో ప్రారంభించిన లైవ్లీహుడ్ ఇన్‌క్లూజన్ ఫైనాన్షియల్ ఎంపవర్‌మెంట్ (ఎల్ఐఎఫ్ఇ)లో భాగంగా 2,14,144 నూతన ఇళ్లను నిర్మించింది.

### ట్రంప్ భారత పర్యటన

భారతదేశ రెండు రోజుల పర్యటనలో ఇరుదేశాల మధ్య రక్షణ రంగంలో 300 కోట్ల డాలర్ల మేర ఒప్పందం ఖరారైందని భారత ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌లు సంయుక్తంగా ప్రకటించారు. పలు వాణిజ్య అంశాలకు సంబంధించి ద్వైపాక్షిక చర్చలు పురోగతి దశలో ఉన్నాయని, త్వరలోనే పెద్ద ఒప్పందం కుదురుతుందని ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిగిన భేటీలో వెల్లడించారు. ఈ భేటీలో వారిద్దరి మధ్య రక్షణ, భద్రత, పెట్టుబడులు, వాణిజ్యానికి సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయి. రక్షణ రంగంలో ఒప్పందంతో పాటు రెండు దేశాలకు సంబంధిత విభాగాల మధ్య మానసిక వైద్యంపై సహకారం, వైద్య ఉత్పత్తులు, ఇంధన రంగంలో ఐఒసి, ఎక్సాన్‌మోబిల్‌ల మధ్య మూడు ఎంఓయులు కుదిరాయి.

### ప్రభుత్వ పాఠశాలకు మెలానియా ట్రంప్

భారత పర్యటనలో భాగంగా ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అమెరికా ప్రథమ మహిళా మెలానియా ట్రంప్ హ్యాపీనెస్ క్లాస్‌లకు హాజరయ్యారు. విద్యార్థులతో పాటు తరగతి గదిలో కూర్చుని హ్యాపీనెస్ పాఠాలను విన్నారు.

ఈ హ్యాపీనెస్ తరగతులను 2018లో కేజ్రీవాల్ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. విద్యార్థుల్లో మంచి విలువలను పెంపొందించేందుకు కృషి చేస్తున్న ఉపా ధ్యాయులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఏ.వి.ఎస్. జ్ఞాపకాలు



యు.టి.యఫ్ ఉద్యమ నిర్మాత, అమరజీవి అప్పారి వెంకటస్వామి మరణించి 19 సంవత్సరాలైంది. అయినా ఆయన స్ఫూర్తే నేటికీ మనలను నడిపిస్తూ ఉంది. ఒక సంస్థకు వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టి 25 సం॥ల పాటు అదే బాధ్యతలో పనిచేసి, అత్యంత వైభవంగా రజతోత్సవాలను నిర్వహించి తర్వాతి తరానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించిన అరుదైన నాయకుడు ఏ.వి.ఎస్. 7 వేల సభ్యత్వంతో ప్రారంభమైన యుటియఫ్ ఆయన నాయకత్వంలో లక్ష సభ్యత్వానికి చేరుకొంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 23 జిల్లాలలోని అన్ని ప్రాంతాలకు వ్యాపించి ఉపాధ్యాయ సంఘాలలో అగ్రగామిగా నిలిచింది.

కాకినాడలో 2000 సం॥లో జరిగిన రజతోత్సవ మహాసభల సందర్భంగా ఉపాధ్యాయుల మహాప్రదర్శన ప్రారంభమైన తరువాత ప్రదర్శన అంతా చక్కగా కనిపించే ప్రదేశానికి ఆయన కోరికపై తీసుకువెళ్ళడం జరిగింది. 20 వేల మంది ఉపాధ్యాయులతో కదలి వస్తున్న మహాప్రదర్శనలో వివిధ జిల్లాల నాయకత్వం అభివాదాలు చేస్తుంటే ఎదిగిన బిడ్డలను చూసి కన్న తండ్రి పొందే ఆనందం వెంకటస్వామి గారి ముఖంలో కనిపించింది.



జి.ప్రభాకరవర్మ
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య గారిని ప్రత్యక్షంగా చూసిన వారెవరూ ప్రస్తుత తరం నాయకత్వంలో లేరు. చదివి, విని సేకరించిన సమాచారం ద్వారా మాత్రమే చెన్నుపాటి గురించి తెలుసుకున్నాం. కాని వెంకటస్వామి గారిని చూసినపుడు లక్ష్మయ్య గారు ఇలానే ఉండే వారేమో అనిపించేది.

జిల్లా కార్యవర్గ సమావేశాలకు హాజరైన సందర్భంలో వెంకటస్వామి గారి ప్రసంగం, రిపోర్టులకు సమావేశం చివరి గంటలో సమయం కేటాయించేవారు. వెంకటస్వామి గారి ప్రసంగం వినడానికి సమావేశం ముగిసేవరకు కార్యకర్తలందరూ కదలకుండా ఉంటారనేది చిట్టిబాబు గారి ఆలోచన. పోరాటాలు, రాయబారాల సందర్భంగా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులతో జరిగిన చర్చల సారాంశం వెంకటస్వామి గారు వివరించడం ఆసక్తికరంగా ఉండేది. కార్యకర్తలకు సమస్యల పట్ల అవగాహన కల్పించేదిగా ఉండేది. సమావేశం చివరివరకూ చర్చల సరళిని గమనిస్తూ వెంకటస్వామి గారి ముక్తాయింపు కార్యకర్తలను ఆకట్టుకొనేది. ఒక సందర్భంలో ఒక కార్యకర్త క్యాంపెయిన్‌లలో కష్టాలు వివరిస్తూ “పది రూపాయలు ఫండ్ ఇవ్వరు గాని ప్రశ్నలు మాత్రం వేస్తారు” అని రిపోర్టు చెప్పినదానికి ఏ.వి.ఎస్.గారు మాట్లాడుతూ “మనుష్యుల మనస్తత్వం అలాగే ఉంటుంది. రూపాయి ఇచ్చినవాడు ఒక ప్రశ్న వేస్తే పావలా ఇచ్చేవాడు పది ప్రశ్నలు వేస్తాడు'' అని చమత్కారంగా సమాధానం చెప్పి కార్యకర్తలకు సహనం ఉండాలి అని హితవు పలికారు. మాతృభాష ప్రాధాన్యం గురించి వివరిస్తూ ఈ కాలంలో కొందరు స్త్రీలు కమ్మనైన “అమ్మ” అనే పిలుపుకు బదులుగా “శవమా” (మమ్మీ) అని పిలిపించుకోవడానికి ఆరాటపడుతున్నారని ఆవేదన చెందేవారు. కార్యకర్తలు క్రమశిక్షణ తప్పి ప్రవర్తించినపుడు ఆయన చేసే మందలింపు మృదువుగా ఉన్నా కటువుగానే ఉండేది. క్రమశిక్షణ విషయంలో ఎప్పుడు రాజీ పడేవారు కాదు. ఒక నాయకునిగా సమయపాలనకు ప్రాధాన్యమిచ్చేవారు. ఉదయం 8 గంటలకే ఆఫీసులోని తన సీటు వద్దకు వచ్చి పనులు చూసుకొనే వారు. యుటియఫ్ కార్యకర్తలు సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూనే ఉపాధ్యాయులుగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని చెప్పేవారు.

వయసులో ఎంత చిన్నవారైనప్పటికీ కార్యకర్తలతో ఏ.వి.ఎస్. గారు ఎంతో ఆప్యాయంగా, గౌరవంగా మాట్లాడేవారు. ఒకసారి నేను బంధువుల ఇంటికి వెళ్ళిన సందర్భంలో ఆఫీసుకు వెళ్ళి ఏ.వి.ఎస్. గార్ని పలకరించినప్పుడు ఎందుకు వచ్చారని అడిగారు. కుటుంబంతో కలిసి హైదరాబాద్ వచ్చానని తెలిసి ''అమ్మాయిని తీసుకువచ్చి మన ఇల్లు చూపించండి'' అని అభిమానంగా ఆహ్వానించారు. యుటియఫ్ అంటే ఒక కుటుంబం అనే భావనని ఆ విధంగా చెప్పారు . కార్యకర్తలని అంతగా అభిమానించారు గనుకనే ఆయన చివరి రోజులలో మృత్యువుతో పోరాడుతూ హైదరాబాద్ నిమ్స్ – ఆసుపత్రిలో ఉన్న సమయంలో మన కామ్రేడ్స్ కె. సత్తిరాజు, టి.సూర్యనారాయణ, కె.అప్పారావు మొదలైన వారు సెలవులు పెట్టి వెళ్ళి ఆయనకు పరిచర్యలు చేశారు.

ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాణం కోసం తన జీవితమంతా అర్పించారు. ఏ.వి.ఎస్. ఉద్యోగంలో ఉంటే సంఘానికి సమయం సరిపోదనే ఉద్దేశ్యంతో 16 సం॥ల సర్వీసును వదులుకొని సంఘం కోసం పూర్తి కాలపు కార్యకర్తగా పనిచేశారు. వేలాదిమంది కార్యకర్తలను తయారు చేశారు. క్రమశిక్షణ, నిజాయిత, నిబద్ధతతో పనిచేసి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారు.

వెంకటస్వామి గారు నిర్మించిన యుటియఫ్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం, ఆయన ఆశించిన విధంగా సామాజిక స్పృహను ఉపాధ్యాయులలో పెంపొందించే విధంగా కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే నివాళి.




# సమస్యల సాధన కోసం గళమెత్తిన ఉపాధ్యాయులు

**"సిపిఎస్ రద్దు చేయాలి, 11వ పిఆర్‌సి అమలు చేయాలి, డిఏ బకాయిలు చెల్లించాలంటూ యుటియఫ్ ఆధ్వర్యంలో 13 జిల్లా కేంద్రాల్లో వేలాది మంది ఉపాధ్యాయులు రోడ్లెక్కి కదంతొక్కారు"**

రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలు, తమ పార్టీ మానిఫెస్టోలో చేర్చిన అంశాలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పోరాటానికి శ్రీకారం చుట్టింది. ఫిబ్రవరి 8,9 తేదీల్లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశం పిలుపుమేరకు ఫిబ్రవరి 29 వరకు పోస్ట్‌కార్డు క్యాంపెయిన్ నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, పట్టణాల నుండి ఉపాధ్యాయులు ముఖ్యమంత్రికి లక్షపైగా పోస్టు కార్డులు వ్రాసారు. మండల / పట్టణ / జిల్లా స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసుకుని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో ర్యాలీకి సమాయత్తం అయ్యారు.

సిపిఎస్ సబ్ కమిటీల కన్వీనర్‌లు, కార్యకర్తలు, మహిళా కమిటీలు జిల్లాల్లో విస్తృతంగా కదిలారు. అధికారంలోకి వచ్చిన నెలలోగా సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. కమిటీలతో కాలయాపన వద్దు. మాట తప్పను మడమ తిప్పను అన్న ముఖ్యమంత్రి సిపిఎస్ విషయంలో ఇచ్చిన హామీ అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

01.07.2018 నుండి అమలుకావాల్సిన 11వ పిఆర్‌సి కమిటీ కాలం ఇప్పటికే 3సార్లు పొడిగించడంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తికి లోనైనారు. 19 నెలలు గడిచింది. ఇంకా ఎంతకాలం అంటూ ర్యాలీల్లో తమ ఆగ్రహాన్ని తెలియజేశారు. డిఏ బకాయిల ఊసే లేని ప్రభుత్వం, సంఘాలతో చర్చలు కూడా జరపక పోవడాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయలోకం ప్రశ్నిస్తూ యుటియఫ్ ర్యాలీల్లో కదం తొక్కారు.

ప్రతి జిల్లాలో వేలాదిమంది ఉపాధ్యాయులు, ప్రత్యేకంగా సిపిఎస్ ఉపాధ్యాయులు, మహిళా టీచర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆంధ్ర రాష్ట్ర ఉపాధ్యాయుల పోరాట పటిమను ప్రదర్శించారు.

జిల్లా కేంద్రాల్లో రోడ్లు ఎర్ర జెండాలతో ఎరుపెక్కాయి. ఉపాధ్యాయుల నినాదాలతో మారుమ్రోగాయి. యువకులు ఉద్యమ గీతాలతో ఉర్రూతలూగించారు. మహిళా ఉపాధ్యాయినులు, ఎర్ర చొక్కాలు ధరించిన యువ కార్యకర్తలు ర్యాలీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

యుటియఫ్ ర్యాలీలు – బహిరంగ సభలు చూసి రాష్ట్రంలోని ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలు మీరు (యుటియఫ్) కదిలారు మీతోనే మేము అంటూ అన్ని జిల్లాల్లో ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకుల మద్ధతు పలికారు.

ఉపాధ్యాయుల్లో పెల్లుబికిన అసంతృప్తి పెద్ద ఉద్యమంగా మారకముందే ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

9 నెలలు గడిచినా ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోగా బోధనేతర పనులు అప్పగించి ఉపాధ్యాయుల్ని మరింత వేధించడం విరమించుకోవాలని యుటియఫ్ డిమాండ్ చేసింది.

రాష్ట్ర అగ్ర నాయకత్వంతోపాటు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, సిఐటియు నాయకులు, జెఏసి నాయకులు యుటియఫ్ ఉద్యమంలో మద్దతుగా పాల్గొన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు, ప్రకాశం జిల్లా ఒంగోలులో, రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, ఎమ్మెల్సీ రాము సూర్యారావు పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో, ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్‌వర్మ, ఎస్‌టియఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో, మరో ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణ రావు మరియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.కుసుమకుమారి, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు గుంటూరులో, ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య నెల్లూరులో, యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్ నాగమణి, వి.మహేష్ విశాఖలో, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి చిత్తూరులో, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి కర్నూలులో, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఏ.గఫూర్ మరియు యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా కడపలో, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ యం.గేయానంద్, రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్‌కుమార్, యం.సుధాకర్ అనంత పురంలో, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో, విజయనగరంలో రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, యుటియఫ్ రాష్ట్ర అకడమిక్ కమిటీ చైర్మన్ డి.రాము, శ్రీకాకుళం జిల్లాలో రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి మరియు అన్ని జిల్లాల యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా నాయకులు ఎన్జీవో నాయకులు, సిఐటియు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ☯

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ...

# ఇది అందరి మాట!

## మీకు అర్థమవుతోందా?!


శాంతిశ్రీ

**రాజ్యాంగ రచనలో మహిళామణులూ పాలుపంచుకున్నారు. రాజ్యాంగం అందరికీ సమానహక్కులు ఇచ్చింది. చట్టం ముందర అందరూ సమానులేనని స్పష్టంగా పేర్కొంది. అలాంటి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన మనందరి కర్తవ్యం. వయసు, లింగ, జాతి, మత, కుల భేదాలు లేకుండా అందరికీ సమానమైన పౌరహక్కులు, మానవహక్కులు ఉన్నా యంది.కానీ వాస్తవపరిస్థితి అలా ఉందా అంటే లేదని ఢిల్లీలోని షహీన్‌బాగ్ రక్తపు మరకల సాక్ష్యంగా నిలిచాయి. అన్ని రంగాలలో యథేచ్ఛగా హక్కుల అతిక్రమణ, ఎందరో అన్యాయాలకు, దోపిడీకి గురికావడం జరుగుతోంది. ఎన్ఆర్‌సి, సిఎఎ రూపంలో రాజ్యాంగానికి ప్రమాదం ముంచుకొచ్చింది. అందుకే రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నది మనందరి ఏక మాటగా ఉండాలి. మీకు అర్థమవుతుందా?! ఈ అంశంపైనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.**

రాజ్యాంగం తల్లి లాంటిది! తల్లికి ఎలా తన పిల్లల పట్ల వివక్ష ఉండదో.. రాజ్యాంగానికీ తన దేశ ప్రజలంతా సమానమే. కానీ ఇటీవల అలాంటి రాజ్యాంగ స్వరూపాన్నే మారుస్తామనే ప్రచారం ప్రమాదకరం. ఇది చాలా ఆందోళన కలిగించే అంశం. రాజ్యాంగానికి మౌలికమైన 'లౌకికరాజ్యం' అనే పదం తొలగించేందుకు సిద్ధపడటం తీవ్రంగానూ, బాధ్యతగానూ ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా గమనించాలి. లౌకికరాజ్యం స్థానే 'హిందూత్వ' దేశంగా చేస్తామనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ధోరణి పట్ల మనమంతా అప్రమత్త ంగా ఉండాల్సిన పరిస్థితి. చాలా మందికి మన చట్టాల పట్ల అవగా హన లేదు. అది కూడా ఒక లోపం. దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లు బుకుతున్నాయి. ప్రధానంగా షాహీన్ బాగ్‌లో అనేకమంది మహిళలు పసిపిల్లలు, పండు ముదసలులతో చలిని, ఎండను, చీకటిని లెక్క పెట్టక చేస్తున్న పోరాటం స్ఫూర్తివంతం.




### శాంతి-సమానతను రక్షించుకోవాలి

భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను నిర్వీర్యం చేస్తున్న పరిస్థితులను తిప్పికొట్టాలి. అందుకు మానవహక్కుల పట్ల చైతన్యంతో రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ఇందులో ప్రత్యేకంగా నవతరం ముఖ్యపాత్ర వహించాలి. అందరం ఐక్యంగా పోరాడాల్సిన తరుణం ఇది. తల్లిలాంటి రాజ్యాంగమే ప్రమాదంలో పడితే హక్కుల కోసం ఎవరిని ఆశ్రయించగలం? ప్రజలు పేదరికంలో మగ్గడం, అందరికీ సమానంగా విద్య, వైద్య రంగాల సేవలలో ప్రభుత్వాల వైఫల్యం రాజ్యాంగం అమలులో లోపాలే. పెరుగుతున్న అంతరాలు, మహిళల హక్కుల అణచివేత, రకరకాల హింసలు, అసమానతలు, ట్రాన్స్‌జండర్లను క్రిమినల్స్‌గా చూడడం, ట్రాఫికింగ్ వంటి ఎన్నో సమస్యలు రాజ్యాంగంలోని చట్టాల అమలు వైఫల్యానికి నిదర్శనాలు. చట్టాలను ఖాతరు చేయని పరిస్థితి నెలకొంది. అందుకే శాంతి, సమానత్వాల కోసం రాజ్యాం గాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అది మనందరి బాధ్యత.

### మైనార్టీల పట్ల అన్యాయం

రాజ్యాంగంలో మైనారిటీ హక్కులకు సంబంధించిన చట్టాలు చాలా బాగున్నాయి. కానీ అవి ఆచరణలో మాత్రం నామమాత్రంగా నిలుస్తున్నాయి. మైనారిటీలను ప్రభుత్వాలు, ప్రజలు పట్టించుకోవట్లేదు. చట్టాల విషయంలో 'ట్రిబుల్ తలాక్'నే తీసుకుంటే దానిపై నిర్ణయం తీసుకునే ఆప్షన్‌ని వారికి ఇవ్వాలి కదా! అది లేకుండా చేస్తే ఎలా? అలాగే ముస్లిం రిజర్వేషన్ల పరంగా కూడా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను పరిగణనలోకి తీసుకుంటే ప్రయోజనం ఉంటుంది. అంతేకాదు సమాజంలో ముస్లింల మీద నమ్మకం లేని పరిస్థితులు కూడా ఉన్నాయి. ఇప్పుడు ముందు కొచ్చిన ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్ కూడా వాళ్లని మరింత అభద్రతలోకి నెట్టేస్తుంది. అందుకే దీనిపై జరిగే ఆందోళనల్లో వారు పెద్దసంఖ్యలో పాల్గొనడం. పేదరికం తోపాటు పితృస్వామ్య వ్యవస్థ ఒత్తిడు లను ముస్లిం మహిళలు, ఆడపిల్లలు ఎదుర్కొం టున్నారు. వారికి ఉపాధి అవకాశాలు అందడం లేదు. అణచి వేతకు గురవు తున్నారు.

### భావితరాలకు భరోసా ఇద్దాం!

భారత రాజ్యాంగ విలువలు, హక్కుల గురించి పిల్లలకు స్కూలు ప్రారంభం కాగానే ప్రతిజ్ఞ ద్వారా చెబుతాం. కానీ నేటి పరిస్థితుల నేపథ్యంలో రాజ్యాంగానికి తూట్లు పడుతున్న పరిస్థితుల్లో భావితరాలకు ఏవిధంగా భరోసా ఇవ్వగలం? వారి విద్యాహక్కుపై పనిచేస్తూనే, జెండర్ సెన్సిటివిటీని పిల్లల్లో పెంపొందించాలి. మనకున్న చట్టాల గురించి పిల్లలకు చెప్పాలి. చట్టాలు అమలుకు పౌరులందరూ తోడ్పడాలి. ప్రభుత్వంలో ఆ రకమైన రాజకీయ కార్యాచరణ రావాలంటే ప్రజల నుంచి ఒత్తిడి అవసరం. తమ హక్కుల కోసం ప్రజలు ప్రభుత్వాల్ని ప్రశ్నించాలి. ఆ పని పిల్లల నుండే మొదలుపెట్టాలి. ఆవిధంగా భావితరాలకు భరోసానివ్వాలి.

### ట్రాన్స్‌జెండర్లకు హక్కులు లేవి?

రాజ్యాంగపరంగా ట్రాన్స్‌జెండర్స్‌కు ఏ భద్రతా లేదు. ఇంటి నుంచి విద్య, ఉపాధి వంటి ఎన్నో హక్కుల విషయాలలో నిరాదరణకు గురవుతున్నారు. ప్రాథమిక హక్కులు శూన్యం. 2014లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రతి రాష్ట్రం అమలు చేయాలి. ఉద్యోగాలు ఇవ్వాలి. ప్రభుత్వ విధాన నిర్ణేతల్లో, ప్రజల మైండ్‌సెట్‌లో మార్పు రావాలి. ట్రాన్స్‌జెండర్స్ పరంగా సెన్సిటైజేషన్ అవసరం.

### బడ్జెట్ ఏదీ?

ఎన్నో ఆందోళన చేస్తేనే చట్టాలు వచ్చాయి. అలాంటి చట్టాలు

(తరువాయి 22వ పేజీలో)

# ముఖ్యమైన ప్రాతినిధ్యాలు

### 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలి

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులు నం.57/04/2019 – పి & పిడబ్ల్యు (బి) ప్రకారం 01.01.2004ముందు నోటిఫికేషన్ ఇచ్చిన ఖాళీల్లో 01.01.2004 తర్వాత ఉద్యోగాల్లో చేరినవారికి సిపిఎస్ లేదా ఓపిఎస్ ఎంచుకునే ఆప్షన్ కల్పించింది. కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం ద్వారా 2003 డిఎస్‌సి ద్వారా నియామకాలు పొందిన ఉపాధ్యాయులు 2002 డిఎస్‌సిలో సెలక్టు అయ్యి వివిధ కారణాలతో 01.09.2004 తర్వాత నియామకాలు పొందిన పండితులు మరియు అంధ ఉపాధ్యాయులకు కూడా ఓపిఎస్ పథకం అమలు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఆర్థిక మరియు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శులకు ప్రాతినిధ్యం చేయడమైనది.

### నెలవారీ ప్రమోషన్ జాప్యం చేస్తున్న నెల్లూరు డిఇఓపై చర్యలు తీసుకోవాలి

ప్రతినెలా 5వ తేదీన ప్రమోషన్స్ కౌన్సిలింగ్ నిర్వహించాలని ప్రభుత్వ ఉత్తర్వులున్నప్పటికి నెల్లూరు జిల్లా డిఇఓ 2019 ఆగస్టు నెల నుండి ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్స్ నిలుపుదల చేశారు. రాజకీయ ప్రలోభాలు, పై అధికారులు ఒత్తిడితో ప్రమోషన్స్ నిలుపుదల చేసినట్లు స్పష్టం అవుతున్నది. కావున డిఇఓ పై చర్యలు తీసుకుని కౌన్సిలింగ్ జరిపించాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శికి ప్రాతినిధ్యం చేయడమైనది. వారి ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించడమైనది.

### జిల్లాస్థాయిలోనే సిఎఫ్ఎంఎస్ సమస్యలు పరిష్కారం చేయాలి

విద్యాశాఖలో సిఎఫ్ఎంఎస్‌లో ఏర్పడుతున్న వివిధ సమస్యలు జిల్లా స్థాయి లోనే పరిష్కారం అయ్యేలా అధికార వికేంద్రీకరణ జరపాలని జిల్లా ఖజానా కార్యాలయంలో అందుకు సంబంధిం చిన బాధ్యులను నియమించాలని సిఎఫ్ఎంఎస్ సిఇఓకి ప్రాతినిధ్యం చేయడమైనది. సిఇఓ సానుకూలంగా స్పందించి అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని జిల్లా స్థాయిలో కొందరికి ట్రైనింగ్ కూడా ఇచ్చి అన్ని సమస్యలు జిల్లా స్థాయిలో పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### సిఆర్‌టి ల నియామకాల్లో అక్రమాలు నిలుపుదల చేయాలి

విజయనగరం జిల్లా పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో సిఆర్‌టిల నియామకాలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా చేపడుతున్నారని, జిఓ విరుద్ధంగా డెమోలు నిర్వహించి ఆ మార్కు లతో జాబితాలు తారుమారు చేస్తున్నారు. ఈ అక్రమాలు నిలుపుదల చేసి నిబంధనల మేరకు నియామకాలు చేపట్టాలని గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శికి మరియు డైరెక్టర్‌కి ప్రాతినిధ్యం చేయడమైనది. దీనిపై స్పందించిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి జాబితాలు తయారు చేయరాదని ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నియమకాలు జరపాలని పార్వతీపురం పిఓ కు ఆదేశాలు ఇచ్చారు.



**పి.బాబురెడ్డి**
రాష్ట్ర ప్రధానకార్యదర్శి
యుటియఫ్

### ఎన్‌పిఆర్ నిలుపుదల చేస్తే వేసవిలో బదిలీలు చేపట్టాలి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌పిఆర్ ను నిలుపుదల చేయాలని నిర్ణయిం చిన నేపథ్యంలో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ని కోరడ మైనది. మంత్రి సానుకూలంగా స్పందించి లోకల్‌బాడీ ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. ◆

## రాజ్యాంగ రచనలో రాణులు

అది 1946 సంవత్సరం, డిసెంబర్ 9వ తేదీ. న్యూఢిల్లీలోని రఫీమార్గ్‌లో రాజ్యాంగ హాలులో దేశవ్యాప్తంగా మేధోవర్గానికి చెందినవారు, రాజకీయ నేతలు హాజరయ్యారు. రాజ్యాంగ సభ తాత్కాలిక ఛైర్మన్ సచ్చిదానంద సిన్హా ఆధ్వర్యంలోని ఈ తొలి సమావేశానికి 192 మంది పురుషులు, 15 మంది మహిళలు హాజరయ్యారు. గత 70 ఏళ్లుగా మన ప్రజాస్వామ్య వ్యవస్థకే దిక్సూచిగా మారిన రాజ్యాంగ రచనకు పునాదులు పడిన సమయంలో 15 మంది మహిళలు కీలక భూమిక పోషించారు. రాజ్యాంగ సభ ఏర్పాటులో దేశంలో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యమివ్వాలని భావించారు. కానీ మహిళల ప్రాతినిధ్యం తక్కువగానే ఉంది. రాజ్యాంగ సభలోని మహిళలంతా అగ్రకులాలు, సంపన్నవర్గాలు, అధిక విద్యావంతులే ఉన్నారు.

ఒక ముస్లిం, ఒక దళిత మహిళకు మాత్రమే రాజ్యాంగ సభలో చోటు లభించింది. సరోజినీ నాయుడు, విజయలక్ష్మి పండిట్, సుచేతా కృపలాని, దుర్గాభాయ్ దేశ్‌ముఖ్ వంటి ప్రముఖులతో పాటు హంస మెహతా, రేణుక రే, నీరజ గోపాల్ వంటి వారూ ఉన్నారు. రాజ్యాంగ ముసాయిదాలో మహిళా హక్కులు, భద్రత ప్రముఖంగా ఉండాలని వీరంతా పోరాటం చేశారు. వీరిలో దాక్షాయణి అనే దళిత మహిళ అందరికంటే వయసులో చిన్న. ఆమె వయసు అప్పటికి 34 ఏళ్లు. కేరళలో అణచివేతకు గురైన పులయా కులానికి చెందిన దాక్షాయణి.. భారత్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన తొలి దళిత మహిళగా రికార్డు సృష్టించారు.

మహిళల రక్షణ కోసం తీసుకునే చర్యల కోసం దాక్షాయణి రాజ్యాంగ సభలో పెద్ద పోరాటమే చేశారని ఆమె కుమార్తె మీరా చెబుతుంటారు. రాజ్యాంగానికి మెరుగులు దిద్దే క్రమంలో దాక్షాయణి రాజ్యాంగ సభలో చేసిన ప్రసంగాలే 1948 నవంబర్‌లో అంటరానితనాన్ని నిషేధించాయి. మరో ముస్లిం మహిళ రసూల్.. ముస్లిం లీగ్‌ను వీడి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌లోకి వచ్చారు. మైనారిటీ హక్కులపై పోరాటం చేశారు. ముస్లింలకు ప్రత్యేకంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్లు వచ్చాయి. కానీ వాటిని వదులుకోవడానికి కృషి చేశారు. చివరికి వెనుకబడిన కులాలకే రిజర్వేషన్లు కల్పించడానికి సభ అంగీకరించింది.

# ఈ - సర్వీసు రిజిస్టరు

## ప్రారంభించడం ఎలా?

ఉద్యోగి తన సర్వీసుకాలంలో చేసిన సేవలను నమోదు చేసేందుకు ఉద్దేశించినదే సర్వీసు రిజిష్టరు. ఉద్యోగ జీవితం ప్రారంభమైన నాటి నుండి పదవీ విరమణ పొందేవరకు అతనికి చెల్లించిన వేతనాలు, రాయితీలు, అవార్డులతో బాటు వినియోగించిన సెలవులు, పొందిన శిక్షల వివరాల సమాహారమది.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగంలో చేరిన నాటి నుండి అతని ఉద్యోగ ప్రధాన కార్యాలయంలో సర్వీసు రిజిష్టరు నిర్వహించబడుతుంది. ఈ సర్వీసు రిజిష్టర్ల నిర్వహణ తీరు అంతటా ఒకే విధంగా లేనందున ఉద్యోగులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కేంద్రీకృతం చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా దృష్ట్యా ఉద్యోగులకు ఆన్‌లైన్‌లో సర్వీస్ రిజిష్టరు నిర్వహించా లని ప్రభుత్వం నిర్ణయించింది. జిఓ ఎంఎస్ నం. 99 ఆర్థిక; తేది. 27.06.2018 ద్వారా ఉద్యోగులకు ఈ-సర్వీస్ రిజిష్టరు ను ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వు ప్రకారం సర్వీసు రిజిష్టరును 12 విభాగాలుగా విభజించారు.



**కె.ఎస్.ఎస్.ప్రసాద్**
**UTF రాష్ట్ర గౌరవాధ్యక్షులు**

1. వ్యక్తిగత వివరాలు
2. సర్టిఫికెట్లు
3. ఉద్యోగ వివరాలు
4. పొందిన వేతనాల వివరాలు
5. సెలవుల వివరాలు
6. ఎల్‌టిసి వివరాలు
7. తీసుకున్న అడ్వాన్సుల వివరాలు
8. గ్రూపు ఇన్స్యూరెన్సు స్కీమ్ వివరాలు
9. సర్వీసు వెరిఫికేషన్ వివరాలు
10. డిపార్టుమెంటు టెస్టులు మరియు ట్రైనింగ్‌ల వివరాలు
11. పొందిన రాయితీలు మరియు శిక్షల వివరాలు
12. పెన్షన్ ప్రపోజల్సు

31.08.2018 నాటికే ఉద్యోగులు పార్ట్-1లోని వివరాలను ఆన్‌లైన్ చేయాలని నిర్ణయించినప్పటికీ, పలు సమస్యల కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. తాజాగా ఏప్రిల్ 1 నాటికి ఉద్యోగులు అందరూ పార్ట్-1లోని అంశాలను ఆన్‌లైన్ చేయాలని నిర్ణయించారు. వీటిని పరిశీలించి ఆయా డ్రాయింగు అధికారులు ధృవీకరించవలసి వుంటుంది.

### వ్యక్తిగత వివరాలు

ట్రెజరీ "DDO Request" open చేయగానే ఉద్యోగులు వారి వారి వివరాలు అప్‌డేట్ చేసుకోవాలనే సూచనలు కన్పిస్తాయి. వాటి క్రిందగల అప్లికేషన్ క్లిక్ చేయగానే "ఎంప్లాయీస్ పర్సనల్ డిటెయిల్స్ అప్‌డేషన్ కనిపిస్తుంది. లాగిన్‌లో CFMS ID, మొబైల్ నంబర్లను నమోదు చేసి Generate OTPను క్లిక్ చేయాలి. మొబైల్‌కు వచ్చిన OTP నెంబరును నమోదు చేసి Proceed క్లిక్ చేయాలి. CFMS డేటాలో నమోదు అయిన మొబైల్ నంబరును మాత్రమే వినియోగించాలి. అయితే ఒక పర్యాయం ఫోన్ నంబరు మార్చుకు నేందుకు అవకాశముంది.

"వ్యక్తిగత విరాల లాగిన్ అవ్వగానే దానిలో (1) Personal detials (2) View details కన్పిస్తాయి. పర్సనల్ డిటెయిల్స్‌లో (1) Personal details (2) Photo upload details (3) Family details (4) Education details (5) Addrss details (6) Home Town detials (7) Bank Account details పేజీలు ఉంటాయి."

**1. Personal detials**

వ్యక్తిగత వివరాల పేజీ తెరవగానే లోపల అప్పటికే నమోదు అయిన (1) పేరు, ఇంటి పేరు (2) పు / స్త్రీ (3) సర్వీసు (4) పోస్టు కేటగిరీ (5) ఉద్యోగి ట్రెజరీ ఐడి (6) ఉద్యోగి CFMS ID (7) ఉద్యోగి ఆధార్ నెంబరు (8) వైవాహిక స్థితి (9) కులం తదితర వివరాలు వుంటాయి. వీటిలో తప్పులు ఏవైనా ఉంటే సవరించుకునే అవకాశముంది. అనగా పేరులో స్పెల్లింగ్‌లు, పుట్టిన తేదీ వంటి తప్పులు కూడా సవరించుకోవచ్చు. SC, ST, BC కులముల వారు తప్పనిసరి Caste Certificate అప్‌లోడ్ చేయవలసి వుంటుంది. తరువాత ఉద్యోగంలో చేరిన తేదీ, పదవీ విరమణ తేదీ, డిపార్టుమెంట్ (ESE02- స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్), ప్రస్తుత సర్వీసు రూల్సు - క్లాసు-పోస్టు కేటగిరీ - పనిచేస్తున్న పోస్టు, DDO కోడ్, ఎంప్లాయి గ్రూపు, వర్కింగ్ స్టేటస్ తదితర వివరాలు అన్ని పూర్తిచేయాలి.

దాని తర్వాత పుట్టిన స్థలం వివరాలు, సర్వీసు రిజిస్టరులో నమోదైన పుట్టుమచ్చల వివరాలు నమోదు చేయాలి. వీటితోబాటు అంగవైకల్యం ఉంటే దాని వివరాలు నమోదుచేసి సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి. తర్వాత ఎస్ఎస్‌సి సర్టిఫికెట్ కూడా అప్‌లోడ్ చేయాలి.

**2. Photo upload details**

రెండవ పేజీలో (1) ప్రస్తుత ఫోటో (2) ఉద్యోగంలో చేరిన నాటి ఫోటో (లభ్యమైతే) (3) రిటైరుమెంట్ నాటికి 12 నెలల ముందు

నాటి ఫోటో (4) రిటైర్‌మెంట్‌కు 12 నెలలముందు జీవిత భాగస్వామితో ఫోటో అప్‌లోడ్ చేయాలి.

**గమనిక :** సర్వీసులో చేరిన నాటి ఫోటో వుంటే అప్‌లోడ్ చేయవచ్చు. లేకున్నా పర్వాలేదు. 3,4 అంశాలలోని ఫోటోలు 1 సం॥లో రిటైర్ కానున్న వారు మాత్రమే అప్‌లోడ్ చేయాలి.

**3. Family details**

దీనిలో స్పౌజ్‌తో బాటు కుమారులు, కుమార్తెలు, ఆధారిత తల్లి దండ్రులు, ఆధారిత కుటుంబ సభ్యుల వివరాలు అనగా (1) జీవించి ఉన్నారా? లేదా? (2) పు / స్త్రీ (3) UID/ఆధార్ నం. (4) పుట్టిన తేదీ (5) మొబైల్ నంబరు (6) వివాహమైన తేదీ (7) ఉద్యోగ స్థితి వంటి వివరాలు నమోదు చేయాలి.

ప్రస్తుతం జీవించి వున్నవారేగాక, మరణించిన వారి వివరాలు కూడా నమోదు చేయాలి. అలాగే వివాహమైన బిడ్డల వివరాలు కూడా నమోదు చేయాలి. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల వివరాలు ఉద్యోగిపై ఆధారపడిన వారి వివరాలు మాత్రమే నమోదు చేయాలి.

**4. Education details**

ఈ పేజీలో ఉద్యోగి విద్యార్హతలుకు సంబంధించిన వివరాలు (1) విద్యార్హత (2) బ్రాంచ్ లేదా స్ట్రీమ్ పేరు (3) పాసైన తేదీ (4) చదివిన స్కూల్ / కాలేజీ / యూనివర్శిటీ (5) చదివిన దేశం - రాష్ట్రం - జిల్లా - మండలం నమోదు చేయాలి.

చదవడం, వ్రాయడం మొదలుకొని 7వ తరగతి - 10వ తరగతి - ఇంటర్మీడియేట్ - డిగ్రీ - పిజి లతో బాటు టెక్నికల్ డిగ్రీలు, M.Phil, Ph.D వగైరా అన్ని విద్యార్హ తలు నమోదు చేయాలి. ప్రతీ విద్యార్హతకు సర్టిఫికెట్ అప్‌లోడ్ చేయాలి.

**5. Addrss details**

ప్రస్తుత, పర్మనెంట్, అడ్రస్ వివరాలు నమోదు చేయాలి.

**6. Home Town**

ఉద్యోగులు పుట్టిన / స్వంత ఊరు వివరాలు నమోదు చేయాలి. ఈ వివరాలు LTCకి పరిగణించబడతాయి. కావున పూర్తి ఆధారాలు కలిగివుండాలి.

**7. Bank Account details**

ప్రస్తుతం మనం వేతనాలు పొందుతున్న (1) బ్యాంకు అక్కౌంట్ నంబరు (2) బ్యాంకు పేరు (3) బ్రాంచి పేరు (4) IFSC కోడ్ వివరాలు నమోదు చేసి బ్యాంకు పాస్‌బుక్ మొదటి పేజి అప్‌లోడ్ చేయాలి. తరువాత PAN నంబరు, ZPPF / GPF నంబరు, CPS వారికి PRAN నంబరు, APGLI నంబరు మొదలగు వివరాలు నమోదు చేసి వాటికి సంబంధించిన కార్డులు లేదా స్లిప్పులు అప్‌లోడ్ చేయాలి.

వివరాలు నమోదు చేసేటప్పుడు ఏ పేజీకి ఆ పేజీ Save చేయాలి. ఈ విధంగా వివరాలు నమోదు చేసిన తర్వాత View detailsలోకి వెళితే అక్కడ నమోదు చేసిన వివరాలు మొత్తం కన్పిస్తాయి. వాటిని సరిచూసుకోవాలి. ఏవైనా తప్పులుంటే సవరించుకోవచ్చు. ఈ విధంగా అన్ని వివరాలు కరెక్టుగా ఉన్నాయని నిర్ధారించుకున్న తరువాత బయోమెట్రిక్ డివైజ్ ద్వారా సబ్‌మిట్ చేయాలి. సబ్‌మిట్ చేయగానే ఈ వివరాలు అన్ని DDO CFMS IDకు వెళతాయి.


**ఫారం IV** **ఐక్యఉపాధ్యాయ**

**యాజమాన్యం, తదితర వివరాల స్టేట్‌మెంట్**

| | | |
|---|---|---|
| ప్రచురణ స్థలం | : | విజయవాడ |
| ప్రచురణ కాలం | : | మాస పత్రిక |
| ముద్రాపకుని పేరు | : | **పి. బాబురెడ్డి** |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | చెన్నుపాటి భవన్<br>27-31-11, పాలపర్తివారి వీధి<br>రాఘవయ్యపార్కు దగ్గర<br>గవర్నర్‌పేట<br>విజయవాడ-520002 |
| ప్రచురణకర్త పేరు | : | **పి. బాబురెడ్డి** |
| జాతీయత | : | భారతీయుడు |
| చిరునామా | : | పైన తెలిపినదే |
| సంపాదకుడు | : | **T.S.L.N. మల్లేశ్వరరావు** |
| చిరునామా | : | పైన తెపినదే |
| యాజమాన్యము | : | పత్రిక ఆస్తులన్నీ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీకి చెందినవి. |

**పి. బాబురెడ్డి** అను నేను పైన ప్రకటించిన వివరములు యదార్ధములని పేర్కొనుచున్నాను.



(సం॥) **పి. బాబురెడ్డి**

ప్రచురణకర్త


DDO తన అధీనంలో పనిచేసే ఉద్యోగుల వివరాలు సరిచూసి వాటిని ఆథరైజ్ చేయగానే ఆయా ఉద్యోగుల సర్వీస్ రిజిష్టరు ప్రారంభమౌతుంది.

ఉద్యోగి స్థాయిలో ఏవైనా వివరాలు తప్పుగా నమోదు అయితే DDO ఆథరైజ్ చేసేటప్పుడు వాటిని సవరిస్తారు. ఈ విధంగా ప్రతి ఉద్యోగి తన వ్యక్తిగత వివరాలను స్వయంగా నమోదు చేసుకొని ఈ-సర్వీసు రిజిష్టర్ల తయారీలో తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలి. రెండవ ఫేజ్‌లో సర్వీసుకు సంబంధించిన వివరాలు నమోదు చేయవలసి వుంటుంది. వాటికి సంబంధించిన లింక్ త్వరలో ఇవ్వబడుతుంది. ☯

**సశేషం....**

# పిల్లలు ప్రదర్శన వస్తువులు కాదు

## బాలమేధావి

పిల్లలంటే అందరికీ ఇష్టమే. పసిబిడ్డలు చేసే పనులు చూసి ముచ్చటేస్తుంది. మట్టీ, రాళ్లూ, కర్ర పుల్లలూ, చిల్ల పెంకులు, గాజు ముక్కలూ వంటి పనికిరాని వస్తువులతో వాళ్లు ఆడుకొంటూ ఉంటే అమాయకులు అనుకొంటాం. నిన్నటివరకు నడవలేని పిల్లలు మెల్లమెల్లగా లేచి తప్పటడుగులు వేస్తూ ఉంటే సంబరపడిపోతాం. ముఖ్యంగా తల్లిదండ్రుల ఆనందానికి అంతే ఉండదు. ముద్దుముద్దుగా మాట్లాడే తొలి మాటలు విని ముచ్చట పడిపోతాం.



సి.వి. కృష్ణయ్య
జనవిజ్ఞాన వేదిక

ఇవన్నీ వారికై వారు స్వయంగా నేర్చుకొన్నవి. ఇందులో అందమూ ఉంది ఆనందమూ ఉంది. ఈ అభివృద్ధిలో పిల్లల ప్రజ్ఞా ఉంది. కాని అప్పుడప్పుడే మాటలు నేర్చిన రెండుమూడు సంవత్సరాల పిల్లలకు ప్రత్యేక శిక్షణనిచ్చి కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రదర్శన వస్తువులుగా మారుస్తుంటారు. తమ పిల్లల భవిష్యత్తును ప్రమాదంలో పడవేస్తున్న సంగతి ఆ పిల్లల తల్లిదండ్రులకు తెలియదు.

ముఖ్యంగా ప్రపంచ దేశాల రాజధానులు, పద్యాలు, శ్లోకాలు, ఎక్కాలు వంటివి నేర్పి టీవీల్లోనూ, బహిరంగ వేదికలపైనా ప్రదర్శించి చూపిస్తూ ఉంటారు. వాళ్ల చిన్న మెదళ్లలో చాలా ఖాళీ స్థలం వుంటుంది. విషయం తెలియకపోయినా, అర్థంగాకపోయినా బహుమతులిచ్చి, పొగడి పిల్లల మనస్సు ఆకట్టుకొంటే ఇలాంటివి గుర్తుపెట్టుకోడానికి అభ్యాసం చేస్తారు. తల్లిదండ్రుల నుండి బహుమతులతో పాటు అందరిచేత పొగడ్తలు అందుకొంటారు. తమ బిడ్డలు భవిష్యత్తులో చాలా గొప్పవాళ్లు అవుతారని తల్లిదండ్రులు అనుకొంటారు. భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందుల గురించి వారికి తెలియదు.

పిల్లలు పెరిగి పెద్దవారవుతూ ఉంటారు. చదువుల పేరుతో చాలా సమాచారం అర్థంచేసుకోవాలి. గుర్తుపెట్టుకోవాలి. భాష గణితం, సైన్సు, సోషలు, ఇంగ్లీషు, హిందీ వంటి సబ్జెక్టులు నేర్చుకోవాలి. పరీక్షలుంటాయి. మార్కులు, ర్యాంకులు వంటి వాటితో తెలివిని కొలుస్తారు. పరిస్థితి గతంలా ఉండదు. మార్కుల్లో ర్యాంకుల్లో వెనకబడతారు. తల్లిదండ్రులు ఆశించినంతగా రాణించలేనందుకు బాధపడతారు. కృంగిపోతారు. పొగడ్తలకు బహుమతులకు బదులు విమర్శలు తిట్లు తినవలసివస్తుంది. ఇలా ఎందుకు జరిగిందో ఆ బిడ్డకు గాని తల్లిదండ్రులకు గాని తెలియదు.

**ఒక బాలమేధావి :**

ఒక బాలమేధావి నాకు బెంగుళూరులో పరిచయమయ్యాడు. మేము ఉంటున్న ఇంటిపక్కనే ఒక రూము తీసుకొని ఉన్నాడు. 6,7 సంవత్సరాల వయస్సులో ఒక వెలుగు వెలగాడట. వందలాది శ్లోకాలు, పద్యాలు దేశ రాజధానులు చెప్పేవాడట. టీవీల్లో తన కార్యక్రమాన్ని ప్రదర్శించారంట. ఆ వైభవం అంతాపోయి చావు దప్పి కన్ను లొట్ట బోయినట్లు స్కూల్ ఫైనల్ ఎలానో పాసై ఇంటర్ చదవడానికి భయపడి ఒక్క చిన్న గుడిలో పూజారి ఉద్యోగం చేస్తున్నాడట. తల్లిదండ్రులకు దూరంగా ఒంటరిగా ఉన్నాడు. తల్లిదండ్రులంటే కోపంతో మండి పోతున్నాడు. తనచేత సర్కసు ఫీట్లు చేయించిన తల్లి దండ్రుల ముఖం చూడడానికి ఇష్టపడడం లేదు. ఎంతగా కృంగిపోయి ఉన్నాడంటే జీవితంలో ఓడిపోయానని తెల్లజండా ఎత్తేసాడు. ఇలా ఎందుకు జరిగింది.

ఒక విషయాన్ని అర్థం చేసుకోవడం వేరు. గుర్తు పెట్టుకోవడం వేరు. అర్థం చేసుకొని ఉంటే సందర్భం వచ్చినప్పుడు అది గుర్తుకు వస్తుంది. ఇతర సందర్భాలలో దాన్ని ఉపయోగించుకొంటాం. దేశమంటే ఏమిటో తెలియదు. రాజధాని అంటే ఏమిటో తెలియదు. కాని ప్రపంచంలో ఏ దేశానికి ఏ రాజధానో చెప్పగలడు. దీనివల్ల ఏమి ప్రయోజనం. ఇక్కడ మరో ప్రమాదం దాగి ఉంది. పసితనంలో చేతులను ఉపయోగిస్తూ మట్టీ రాళ్లు పుల్లలతో చేసే పలు పనుల వలన అనేక మెళుకువలు మెదడులో చేరాలి. ఈమెళుకువలు మానవ శరీరం దానికై అది నేర్చుకొంటుంది. ఈ నేర్చుకోవడం అనేది “నేను ఈ ప్రపంచంలో బ్రతకగలను” అనే ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుంది.

ఇంతేగాదు చాలా విషయాలలో పిల్లల్ని కోతులుగానో హృదయం లేని బొమ్మలుగానో చేసి ఆడిస్తూ ఉంటారు. ఎవరైనా ఇంటికొస్తే చాలు ఆ ఇంట్లో పసిబిడ్డలచేత తల్లిదండ్రులు సర్కసు ఫీట్లు చేయిస్తుంటారు.

అంకుల్‌కి గుడ్‌మార్నింగ్ చెప్పు. అంటీకి నమస్తే చెప్పు. పాటపాడు ఒన్, టూ, త్రీ చెప్పు. డ్యాన్స్ చేయ్ అంటూ పిల్లల్ని ఇబ్బంది పెడుతూ ఉంటారు.

ఇంక బడికిగాని, క్లాసులోకి గాని కొత్త వ్యక్తులు రాకూడదు. పిల్లలచేత మూకుమ్మడిగా గుడ్‌మార్నింగ్ చెప్పిస్తారు.

పిల్లలు చెప్పిచెప్పి యాంత్రికంగా తయారై “గూడ్‌మార్నింగ్ సార్” అంటూ సాగదీసి పాటపాడినట్లు చెబుతారు. వాళ్లకిది ఒక ఆట విడిపు కార్యక్రమంగా మారిపోతుంది. పిల్లల్ని వాళ్లపని ఏదో వాళ్లను చేసుకోనీకుండా “ఈ గూడ్‌మార్నింగులు” ఏమిటి?

# అంతర్జాతీయ మహిళా దినోత్సవంను విజయవంతం చేయాలి



**మహిళా వర్క్‌షాప్ :** మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా హైస్కూల్స్, మండల, ప్రాంతీయ, జిల్లా స్థాయిలలో నిర్వహించుకొనుటకు సన్నహకంగా యుటియఫ్ మహిళా విభాగము రాష్ట్రస్థాయి 'మహిళా వర్క్‌షాపు'ను ఫిబ్రవరి 16న యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి అధ్యక్షతన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, విజయవాడలో నిర్వహించింది.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ముఖ్యఅతిథిగా పాల్గొని మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల రాజ్యాంగ హక్కులను పరిరక్షించే కార్యక్రమాలను నిర్వహించాలని, విద్యా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ దేశానికి నష్టదాయకమైన పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకించాలని, మేధావులుగా అవగాహన అవసరం అని అన్నారు. ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి యన్.అరుణకుమారి మాట్లాడుతూ మనుస్మృతి యొక్క లక్షణాలతో ప్రస్తుత కేంద్ర పాలన ఉందన్నారు.

యుటియఫ్ సీనియర్ నాయకులు కె.విజయగౌరి మాట్లాడుతూ మహిళల హక్కులను కాలరాసి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలుగ జేస్తున్న భారత పాలకులు అనే అంశంపై పేపర్ ప్రజంటేషన్ ఇచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ ఎస్.ఎస్.నాగమణి భవిష్యత్ కార్యాచరణ ప్రతిపాదనలు ఇచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం, సిపిఎస్‌పై పోస్ట్ కార్డు క్యాంపెయిన, మార్చి 3న ర్యాలీ – బహిరంగ సభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర కార్యదర్శి ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ శాస్త్రీయ అంశాలను నిరంతరంగా అవగాహన పెంచుకోవాలన్నారు. రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.లీల, ధనలక్ష్మి, రాజమణి, కనకదుర్గలతోపాటు 13 జిల్లాల మహిళా విభాగం కన్వీనర్లు, సహాధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అధికారులో, రాజకీయ నాయకులో స్కూలుకు వస్తే పెద్ద రభస చేసి పారేస్తారు. వీధుల్లో పరుగులు దీయించి పిల్లల్ని దారికి అటు ఇటు నిలబెట్టి మహారాజు గారికి స్వాగతం పలికినట్లు చేస్తారు. గంటలకొద్ది కార్యక్రమాలను సాగదీస్తారు. ఒక గంట కార్యక్రమానికి ఆ రోజంతా వ్యర్థం చేస్తారు. ఎంత అవమానం? ఎంత బానిసత్వం?

ఇద్దరు ముగ్గురు పిల్లలు ఒకరిద్దరు టీచర్లు వెళ్లి ఆహ్వానిస్తే సరిపోతుంది. ఆ వచ్చినాయన క్లాసులో కొస్తే రెండు మాటలు మాట్లాడి ఆశీస్సులు ఇచ్చి వెళ్లిపోతాడు. పిల్లల్ని గంగిరెద్దుల్లా చేసి ఆడించి ఏమి సాధిస్తాం.

చిన్న పిల్లలచేత బృందగానాలు నృత్యాలు చేయిస్తూ ఉంటారు. కాన్వెంట్లలో కాళ్లూ చేతులు తిప్పడం చేతగాని 3,4 సంవత్సరాల పిల్లల చేత చేయించే విన్యాసాలు చూడమని తల్లిదండ్రులను ఆహ్వానిస్తారు. అవి ఎంత దారుణంగా ఉంటాయో చెప్పలేం. ఆ తల్లిదండ్రులు వారి వారి పిల్లల ఫోటోలు వీడియోలు తీసుకొని వెళ్లిపోతారు. ఆ పాటల్లో ఎంత శాస్త్రీయత ఉందో ఎలాంటి పాటలు పాడించాలో ఆ నిర్వాహకు లకు అవగాహన ఉండదు. పసిబిడ్డలకు తమాషాగా నవ్వుకొనే పాటలు, తమాషా పదాలతో కూడిన పాటలు నేర్పించాలి. అంతేగాని "మేం పువ్వులం గులాబిరేకులం–ఏమీ తెలియని అమాయకులం" వంటి పాటలు పాడించగూడదు. పిల్లలు అలా ఎన్నటికీ భావించరు. పిల్లలు తమను తాము గొప్పగా భావించుకొంటారు. మేం పెద్దలం, మేం వృద్ధులం, మేం స్త్రీలం అవి ఎవరైనా పాడు కొంటారా?

ఇక గంటలకొద్దీ నీతులు చెబుతూ సుద్దులు చెబుతూ క్రమ శిక్షణ గురించి కథలు చెబుతూ పిల్లల్ని విసుగెత్తిస్తూ ఉంటారు. ఆజ్ఞలతో, అధికారంతో బలవంతంగా పనులు చేయించగలం. కాని కేవలం వట్టిమాటలతో మనసులు మార్చలేం.

ఎంత ఎక్కువ సేపు చెబితే అంత ఎక్కువ ప్రతిఘటన పెరుగుతుంది. ఆ సమయంలో వారి మనస్సుల్లో స్వేచ్ఛ కోసం జరిగే యుద్ధ విన్యాసాలు చూడగలిగితే ఎంత బాగుండును.

క్రమశిక్షణ వింటూ నేర్చుకోరు. జీవిస్తూ అలవాటు చేసుకొంటారు.

# ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలు, ఎన్నికలు ఈ దేశానికి అనుసరణీయం




ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తే పాఠశాలవిద్యను ఎంతగా తీర్చిదిద్దవచ్చో, నాణ్యమైన విద్యను అందరికీ అందించవచ్చో ఢిల్లీ ప్రభుత్వ బడులు నిరూపించాయి. అమెరికా ప్రథమమహిళ మెలానియా ట్రంప్ ఢిల్లీలోని సర్వోదయ ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం ఒక్కసారిగా దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యింది. ఢిల్లీ ప్రభుత్వం విద్యారంగం లో తీసుకువచ్చిన సంస్కరణలు ఆప్రభుత్వంపై ఎన్నికలలో సానుకూల దృక్పథం ఏర్పటడానికి కారణమయ్యింది. 70అసెంబ్లీ సీట్లలో 63 సీట్లు అమ్ఆద్మీ పార్టీగెలుచుకో గలిగిందంటే విద్యాసంస్కరణలే ప్రధానకారణంగా చెప్పవచ్చు.

70సంవత్సరాల స్వతంత్రభారతదేశంలో వార్షిక బడ్జెట్‌లో 25%కు పైగా విద్యారంగానికి కేటాయింపులు చేసిన ఏకైక ప్రభుత్వంగా ఢిల్లీ ప్రభుత్వాన్ని చెప్పవచ్చు. విద్యారంగంపై కేజ్రీవాల్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి మనీష్ శిసోడియా గత 5సంవత్సరాల కాలంలో అత్యధికసార్లు పాఠశాలలను సందర్శించడంతో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులపై తీవ్ర ప్రభావాన్ని కలిగించిందని చెప్పవచ్చు. 'శిక్షా' ' మై ఎక్సపెరిమెంట్స్ యాజ్‌యాన్ ఎడ్యుకేషన్ మినిస్టర్' పేరుతో ఒక పుస్తకాన్ని కూడా ఆయన రచించడంతోపాటు, దానిని ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అంకితమివ్వడం గొప్ప విషయం.



**ఎస్.పి.మనోహర్ కుమార్**
ప్రధానకార్యదర్శి
కృష్ణా జిల్లా

ఢిల్లీలోని 130పాఠశాలల్లో కొత్తగా 8,000తరగతి గదులను ప్రభుత్వం నిర్మించింది. గత ఎన్నికల ప్రణాళికలో కొత్తగా 250ప్రభుత్వ పాఠశాలలను ప్రారంభిస్తామని చెప్పిన ఆప్ ప్రభుత్వం 30 పాఠశాలలను మాత్రమే నిర్మించగలిగింది. దానికి ప్రత్యామ్నాయంగా కొత్త తరగతిగదులను నిర్మించింది. గత 5సంవత్సరాలనుంచి విద్యారంగానికి భారీ బడ్జెట్ కేటాయింపులు చేస్తుంది. 2015లో 6,600 కోట్లుకేటాయించగా, 2019-20లో 20,000 కోట్లు కేటాయించింది. దీనితో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతులు చూస్తే ప్రైవేటు పాఠశాలలు వాటికి పోటీయే కాదనిపిస్తుంది. విద్యార్థులకు డెస్కులు బెంచీలు, గ్రీన్‌బోర్డులు, మంచి వెలుతురుతో తరగతి గదులు తీర్చిదిద్దారు. ప్రతిపాఠశాలలో కనీసం 8చొప్పున టాయిలెట్స్ నిర్మించారు. పూర్తిస్థాయిలో అన్ని పాఠశాలల్లో సైన్స్ లాబొరేటరీలను ఏర్పాటు చేసారు. 60శాతం పాఠశాలల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసారు. 80%పైగా మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు ఉపకారవేతనాలను సైతం ఇస్తుంది. సర్కారు బడులకు కొత్త రూపు నివ్వడానికి చేపట్టిన చర్యల్లో భాగంగా మౌలికవసతులు కల్పించడమే కాకుండా వినూత్న బోధనపద్దతులను ప్రవేశపెట్టింది. హ్యాపినెస్ తరగతులను ప్రారంభించింది. విద్యార్థుల్లో మేధోవికాసానికి 45 నిమిషాల పాటు యోగా, ధ్యానం వంటివి నేర్పించడం ప్రారంభించారు. పిల్లలు మనసువిప్పి మాట్లాడుకోవడం ఈ తరగతుల్లో ఒక భాగం. పిల్లలకు ప్రత్యేక వృత్తివిద్యాతరగతులు ఏర్పాటు చేసారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పర్యాటకం,రిటైల్, బ్యూటి - వెల్‌నెస్, ఆర్థిక నిర్వహణ, సెక్యూరిటి వంటి సబ్జెక్టులను ఆప్షనల్‌గా విద్యార్థులు ఎంచుకొనే అవకాశం కల్పించింది. 9-12 తరగతుల మధ్య దాదాపు 7లక్షలమంది విద్యార్థులు వీటిని ఎంచుకోవడం విశేషం. వీరికి రూ. 1000చొప్పున పెట్టుబడిధనంగా ఇస్తున్నారు.

ఢిల్లీ ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖామంత్రి మనీష్ శిసోడియా తరచూ పాఠశాలలకు వెళ్లి పరిశీలన జరపడం సత్ఫలితాలను ఇచ్చింది. ఒకప్పుడు బడికి వచ్చేపిల్లలు మధ్యలోనే వెళ్లిపోయేవారు. ప్రస్తుతం బడికి వచ్చిన పిల్లవాడు సాయంత్రం వరకూ బడిలోనే ఉంటున్నాడు. బడిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంలో ఢిల్లీ ప్రభుత్వం కృతకృత్యులయ్యింది. నెలకోసారి తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశాలు క్రమంతప్పక నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఎన్ని పనులున్నా తల్లిదండ్రులు బడికి రావడంతో, తమ పిల్లల విద్యపట్ల తల్లిదండ్రుల శ్రద్దను పెంచడంలో సఫలీకృతమైంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి కమిటీలను ఏర్పాటు చేసారు. పాఠశాల నిర్వహణ, అవసరాలు, ఇతర అంశాలపట్ల ఈ కమిటీల సభ్యులే బాధ్యత వహిస్తున్నారు. డ్రాపౌట్‌లను తగ్గించేందుకు ఆప్ ప్రభుత్వం 2016లో చునౌతీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా గణిత ప్రావీణ్యం, హిందీ ఇంగ్లీషు రాయడం, చదవడంలో విద్యార్థులు ఎలా ఉన్నారో అంచనా వేసి వారిని ప్రతిభ (ఉత్తమ విద్యార్థులు), నిష్ట (సగటు విద్యార్థులు), నియోనిష్ట (సగటుకంటే దిగువ విద్యార్థులు) అనే మూడు గ్రూపులుగా వర్గీకరించారు. వీరందరికీ ఒకే తరగతి గదిలో కూర్చోబెట్టిన బోధించే విధానాలు వేరుగా ఉంటాయి. ఈ మేరకు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చేందుకు, సహకరించేందుకు 200మంది పర్యవేక్షకులను




# సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఏల సాధనకై మార్చి 3న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు - బహిరంగ సభలు - రాష్ట్ర కార్యవర్గం తీర్మానం

యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఫిబ్రవరి 9న రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అధ్యక్షతన జరిగింది. సాబ్జీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఏఏ, ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సిలు ఎవరి ప్రయోజనాలకోసమని ప్రశ్నించారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలలోపు సిపిఎస్ రద్దు చేస్తామని ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చారని, కాని 8 నెలలు గడుస్తున్నా కమిటీలతో కాలయాపనతప్ప వేరే ఏమీలేదని అన్నారు. ఈ సమావేశంలో పూర్వ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ మాట్లడుతూ ప్రభుత్వ విద్యారంగం పటిష్టలకు ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టుట లేదని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఎన్.నాగమణి, కోశాధికారి కె.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌంటి గిరిధర్, బి.లక్ష్మీరాజ, జి.ప్రభాకరవర్మ, కె.సురేష్‌కుమార్, ఎ.కృష్ణసుందర రావు, ఎ.ఎన్.కుసుమకుమారి, కె.పరంధామయ్య, కె.శేషగిరి, వి.మహేష్, టి.రఘుపతిరెడ్డి, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి 13 జిల్లాల నుండి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తీర్మానాలు ఆమోదించడమైనది.

1. 'అమ్మఒడ్డి డబ్బులు అమ్మకే చందాలి" పేరుతో విస్తృత ప్రచారం చేయాలి.
2. సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఏ విడుదలకై ఫిబ్రవరి 13న సిపిఎస్ వర్క్‌షాప్, ఫిబ్రవరి 28 వరకు ముఖ్యమంత్రికి కార్డు క్యాంపెయిన్, మార్చి 3న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు - బహిరంగ సభలు నిర్వహించాలి.
3. ఐక్యఉపాధ్యాయ క్యాంపెయిన్ మార్చి 5వరకు కొనసాగించాలి.
4. మార్చి 8వరకు అన్ని మండల, డివిజన్, మహిళా దినోత్సవం జరపాలి. మార్చి 8న జిల్లా కేంద్రాలలో సదస్సులు జరపాలి. ఫిబ్రవరి 16న మహిళా వర్క్‌షాప్ జరపాలి.
5. స్టడీ సర్కిల్స్ అన్నింటిని పున:ప్రారంభించాలి.
6. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఆడిట్ కమిటీ శిక్షణా తరగతులు నిర్వహించాలి.

ప్రభుత్వం నియమించింది. నియోనిష్ట విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. ఫలితాలను విశ్లేషిస్తే 10వతరగతిలో ప్రైవేటుపాఠశాలలలో ఉత్తీర్ణ తాశాతం 88.35 ఉండగా, ప్రభుత్వ పాఠశాలల్లో 90.68శాతంగా ఉంది. 12వ తరగతిలో ప్రైవేటు పాఠశాలలలో ఉత్తీర్ణతాశాతం 93 ఉండగా, ప్రభుత్వ పాఠశాలల్లో 96.2శాతంగా ఉంది. ఏవిధంగా చూసినా ప్రభుత్వపాఠశాలలు అన్ని విషయాలలోనూ ప్రగతిపథంలో ఉండటం హర్షణీయం.

విద్యారంగంలో 'ఆప్' ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రభుత్వ విద్యపట్ల ప్రజలకు నమ్మకం పెరిగింది. ఇది ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ప్రతిఫలించింది. ప్రజా సంక్షేమానికి కృషిచేసే ప్రభుత్వా లను అధికారంలో కొనసాగించేందుకు ప్రజలు ఏ విధంగా ఓట్లు వేస్తారో దేశానికి తెలియజెప్పినట్లయ్యింది.

ప్రజలను భావోద్వేగాలకు గురిచేస్తూ, మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు లోనుచేసినా, మత విద్వేషాలను రెచ్చగొట్టిన ప్రజలు ఢిల్లీ ప్రభుత్వానికి బాసటగా నిలిచి 70 అసెంబ్లీ సీట్లకుగాను 63 సీట్లతో అధికారం కట్టబెట్టడం 'నిజమైన ప్రజాస్వామ్యాన్ని' నిలబెట్టి నట్లయింది. దేశంలో సిఏఏ, ఎన్‌పిఆర్, ఎన్‌ఆర్‌సి, ఆర్టికల్ 370 రద్దు, ప్రభుత్వరంగ సంస్థలలో 100% ప్రైవేట్ పెట్టుబడులు వంటి ప్రజావ్యతిరేక విధానాలకు ఉన్న సమయంలో ఢిల్లీ ప్రజానీకం మంచి పరిణతితో ఓటు హక్కు వినియోగించుకోవడం మన దేశ ప్రజా స్వామ్యానికి ఎంతో మంచిది. అందుకే ఈ దేశంలోని ప్రభుత్వ పాఠశాల విధానం, ఎన్నికలకు ఢిల్లీలో ఎన్నికలు అనుసరణీయం, మార్గదర్శకం.

ఉద్యమవార్తలు

# కదం తొక్కిన ఉపాధ్యాయులు

శ్రీకాకుళం

**సిపిఎస్ రద్దు, పిఆర్‌సిల సాధనకై మహార్యాలీ-బహిరంగ సభ**

సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని, బకాయి పడిన 3 విడతల కరువుభత్యాన్ని చెల్లించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్‌జిఓ కార్యాలయం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్ & బి గ్రౌండ్స్‌లో బహిరంగ సభ నిర్వహించడమైనది. ర్యాలీని జిల్లా జెఏసి చైర్మన్ హనుమంతు సాయిరాం ప్రారంభించారు. ర్యాలీలో 2000మంది ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సభలో రాష్ట్ర కార్యదర్శి కె.శేషగిరి మాట్లాడుతూ పిఆర్‌సి 55% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, బకాయిపడిన 3 విడతల డిఏల విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు, జెఏసి చైర్మన్ హనుమంతు సాయిరాం, సిఐటియు సీనియర్ నాయకులు కె. శ్రీనివాస్ తదితరులు సందేశాలిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్ కుమార్, చౌదరి రవీంద్ర, కుప్పిలి కామేశ్వరరావు, పద్మశ్రీ, బి.శ్రీరామమూర్తి, ఎల్.బాబురావు, బి.ధనలక్ష్మి, పద్మశ్రీ, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామమూర్తి, కె.వైకుంఠరావు, జి.శ్రీరంగనాయకులు, పి.వాసు, సిపిఎస్ కన్వీనర్ వై.ఉమాశంకర్, కో-కన్వీనర్ జి.నారాయణరావు, జి.కోదండరావు, పైడిరాజు, ఎం.వి.రమణ, బి.రవికుమార్, బి.ఓంకార్, జి.శారద, జి.సురేష్, హెచ్.అన్నాడీరావు, రాష్ట్ర కౌన్సిలర్ పి.వేణు, బి.గౌరీశ్వరరావు, దమయంతి, కె.కృష్ణారావు, ఎస్.చంద్రశేఖర్, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయనగరం

**సిపిఎస్ రద్దు, పిఆర్‌సి మరియు డిఏలు అమలు చేయాలి**

సిపిఎస్ రద్దు చేయాలని, బకాయి వున్న 4 డిఏలు వెంటనే మంజూరు చేయాలని, పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 3న జరిగిన ర్యాలీ విజయవంతంగా ముగిసింది. ముందుగా జిల్లా పరిషత్ నుండి ఎత్తుబ్రిడ్జి మీదుగా కలెక్టరు కార్యాలయం వరకు సాగిన ర్యాలీలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం వద్ద బహిరంగ సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా అధ్యక్షులు జె.రమేష్‌చంద్ర పట్నాయక్ అధ్యక్షత వహించగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిఆర్‌సి జులై 1, 2018 నుండి అమలు కావలసి వున్నా నేటివరకు పిఆర్‌సి ప్రస్తావన లేకుండా కాలాన్ని పొడిగించు కుంటూ వస్తున్నారని తెలిపారు.

రాష్ట్ర అకడమిక్ కమిటీ కన్వీనర్ డి.రాము మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదని తెల్పిన ముఖ్యమంత్రి మాట ప్రకారం ఇన్నాళ్లు వేచి ఉన్నామని కాని ప్రభుత్వం ఎటువంటి హామీలు ఇవ్వనందున ఉద్యమబాట పట్టామని తెలిపారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే భవిష్యత్‌లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు. మహిళా నాయకురాలు పూర్వ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నిరాశలకు గురిచేస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.రాజామణి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.రమేష్‌పట్నాయక్, జెఏవిఆర్‌కె ఈశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు విజయకుమార్, జి.పార్వతి, కోశాధికారి సిహెచ్.భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు, అన్ని మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వేలాదిగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్‌కి అందజేశారు.

విశాఖపట్నం

**పాత పెన్షన్ పునరుద్ధరించాలి**

ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానన్న హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తక్షణం అమలు చేయాలని కోరుతూ మార్చి 3న యుటిఎఫ్ ఆధ్వర్యాన నగరంలో ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు.

ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు టి.అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెల రోజులోనే సిపిఎస్ రద్దుచేస్తామని పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. రానున్న బడ్జెట్‌లో పిఆర్‌సికి నిధులు కేటాయించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చిన్నబ్బాయి, రాష్ట్ర కార్యదర్శులు ఎస్ఎస్.నాగమణి, వి.మహేష్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీలక్ష్మి, రాంబాబు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి

### కదం తొక్కిన ఉపాధ్యాయులు

రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 3న కాకినాడలో మహార్యాలీ, బహిరంగ సభ జరిగింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 5వేలమంది ఉపాధ్యాయులు డిఇఓ కార్యాల యానికి చేరుకున్నారు.

ర్యాలీ అనంతరం యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.జ్యోతిబసు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వైసిపి అధికారంలోకి వస్తే వారంరోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తామని ప్రతిపక్ష నేతగా వున్న సమయంలో జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారన్నారు. ఆయన ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి 9నెలలైనా నేటికీ ఆ హామీని అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. శాసనమండలిలో సిపిఎస్ రద్దుపై తాము ప్రశ్నించినప్పుడు ఆర్థికశాఖ మంత్రి సరైన సమాధానం ఇవ్వక దాట వేశారన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసనలు తెలుపుతున్నామన్నారు. యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు జి.బేబిరాణి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల వెనుక లక్షలాదిమంది కుటుంబాలు ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. ఏపి ఎన్‌జిఓ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామ్మోహనరావు, సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్, వ్యాయమోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.బాబ్జి, పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు తాడి చంద్ర శేఖర్ తదితరులు సంఘీభావాన్ని తెలిపారు.

అనంతరం కలెక్టర్‌కు నాయకులు వినతిపత్రాన్ని అందించారు. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు ఆహ్వానం పలకగా బహిరంగ సభకు జిల్లా గౌరవాధ్యక్షులు టి.జి.వాషింగ్టన్ వందన సమర్పన చేశారు. జి.వి.రమణ, కె.సురేష్‌కుమార్, ఎం.వి. సాయిరామ్, ఎస్.వీరబాబు, వి.వి.సత్యనారాయణ, ఎస్.నాగేశ్వర రావు, కె.ఆదిరెడ్డి, జె.రావు, వై.మురళీమోహన్, టి.దుర్గాప్రసాద్, కె.కృష్ణ, సిహెచ్.సూరిబాబు, బి.ధర్మరాజు, పి.వి.నాగేశ్వరరావు, ఎన్. గోవిందరాజులు, ఐ.ప్రసాదరావు, పి.సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి

### ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో వుండగా నిర్వహించిన పాదయాత్ర సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్స్‌కి ఇచ్చిన హామీలన్నీ నెలర్చాలని (అమలు చేయాలని) డిమాండ్ చేస్తూ యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మార్చి 3న పశ్చిమగోదావరి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుండి కలెక్టరేట్ కార్యాలయము వరకు మూడువేల మంది ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ నిర్వహించాం.

జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన బహిరంగ సభకు జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా చేసిన పాదయాత్రలో అధికారంలోకి వచ్చిన నెలలోపు సిపిఎస్ రద్దు చేస్తామని పలుసార్లు హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నప్పటికి కమిటీలతో కాల యాపన చేయడం సమంజసంగా లేదన్నారు. వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనే సిపిఎస్ రద్దు బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో 'ఛలో అసెంబ్లీ'కి పిలుపునిస్తామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేయాలన్నారు. యుటియఫ్ చేస్తున్న పోరాటాలకు పిడిఎఫ్ మద్దతునిస్తుందన్నారు.

బహిరంగ సభలో యుటియఫ్ పోరాటాలకు మద్దతుగా జిల్లా జెఏసి చైర్మన్ ఆర్ఎస్ హరనాథ్, సెక్రటరీ జనరల్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంచేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి డిఎన్‌విపి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే ఈ ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి, గౌరవాధ్యక్షులు ఎం.వి.శ్యాంబాబు, జిల్లా సహాధ్యక్షులు ఎ.కె.వి. రామభద్రం, కోశాధికారి ఆర్.రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.జగన్‌మోహనరావు, పి.వి.నరసింహారావు, వి.కనకదుర్గ, కె.శ్రీదేవి, ఎన్.రాంబాబు, కె.వి.అప్పారావు, జిల్లా కార్యదర్శులు పి.శివప్రసాద్, ఎ.విక్టర్, సిహెచ్.పట్టాభిరామయ్య, రత్నరాజు, కె.రాజ శేఖర్, మార్కండేయులు, అల్లాడి రాజు, పూరెటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా

### ఉద్యోగుల హామీలు పట్టవా..?

సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలని, పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ కృష్ణా జిల్లా ఆధ్వర్యంలో మార్చి 3న కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసు కెళ్లాలని రాష్ట్ర నాయకత్వం భావించినప్పటికీ ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. హామీల అమలుకు యుటియఫ్ చేసే పోరాటాలకు పిడిఎఫ్ ఎమ్మెల్సీల పక్షాన అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.కృష్ణ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలుచేసే సిపిఎస్ విధానాన్ని ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్‌కుమార్ మాట్లాడుతూ రానున్న బడ్జెట్ సమావేశాల్లో సిపిఎస్ రద్దుకు తీర్మానం చేయాలని, లేదంటే అసెంబ్లీ ముట్టడికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఇప్పటికే సిపిఎస్ రద్దుపై టక్కర్ కమిటీ తమ నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు మాట్లాడుతూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడానికే సమయం ఇవ్వని ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేస్తారా అనే అనుమానం వ్యక్తమౌతోందన్నారు. సిఐటియు డివిజన్ ప్రధానకార్యదర్శి జి.కిషోర్‌కుమార్ మాట్లాడుతూ పింఛన్ అనేది బిక్షకాదని, హక్కు అని అన్నారు. ఏపిఎన్‌జిఓ జెఎసి తూర్పు కృష్ణా చైర్మన్ ఉల్లికృష్ణ, ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి తమ్ము నాగరాజు, జిల్లా పరిషత్ ఉద్యోగుల సంఘ కార్యదర్శి, ఎన్‌జిఓఎస్ తూర్పుకృష్ణా కన్వీనర్ దారపు శ్రీనివాస్ మాట్లాడారు.

ధర్నాకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు అధ్యక్షత వహించారు. సిఐటియు నాయకులు కొడాలి శర్మ, చౌటపల్లి రవి తదితరులు సంఘీభావం తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.ఉమామహేశ్వరరావు, మహిళా కన్వీనర్ పి.లీల, నాయకులు డి.శ్రీనివాసరెడ్డి, టి.సీతారామయ్య, కె.భగీరథి, మరీదు వరప్రసాద్, హేస్సేన్, జిల్లా నలుమూలలనుండి పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్ నుండి భారీ ఎత్తున కలెక్టరేట్ ధర్నాచౌక్‌వరకు ర్యాలీ నిర్వహించారు.

గుంటూరు

### సిపిఎస్ రద్దు హక్కు రాష్ట్రానికుంది

అధికారంలోకి వచ్చిన వారంరోజుల్లో కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) రద్దు చేస్తానని వాగ్దానం చేసిన జగన్‌మోహన్ రెడ్డి ఎనిమిది నెలలైనా రద్దు చేయలేదని యుటియఫ్ నాయకులు విమర్శించారు. సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, 4 విడతల డిఏ బకాయిలు కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుంచి జిల్లా కలెక్టరేట్ వరకూ మార్చి 3న భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో జిల్లా నలుమూలల నుంచి ఉపాధ్యాయులు వేలాదిమంది పాల్గొన్నారు. మహిళా ఉపాధ్యాయులూ పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఎదుట యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన వినతిపత్రాల్లో అత్యధికంగా సిపిఎస్ రద్దు కోరుతూ వచ్చాయని, సిపిఎస్ ఉద్యోగులకు పాదయాత్రలో ఇచ్చిన హామీని ఇంతవరకూ అమలు చేయలేదని అన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ ఉద్యోగుల ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని చెప్పుకుంటూ ఇంత వరకూ సమస్యలపై ఏ ఒక్క సంఘాన్నీ చర్చలకు పిలవలేదని గుర్తు చేశారు.

ముఖ్య వక్త ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకు పిడిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, రాబోయే బడ్జెట్ సమావేశంలో అసెంబ్లీలో వాయిదా తీర్మానం ప్రవేశపెడతామని, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. ఆర్థిక సమస్య పేరుతో ఉద్యోగులకు చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను వాయిదా వేయటం సరికాదన్నారు. నూతన ఆర్థిక సంస్కరణల్లో భాగంగా కొత్త పెన్షన్ విధానం తెచ్చి ఉద్యోగుల రిటైర్మెంట్ జీవితానికి భద్రత లేకుండా చేశారన్నారు. అటువంటి సిపిఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశరరావు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వానికి ఈ ఉద్యమం నాంది అని, ఇంతకాలం సమస్యలు పరిష్కరిస్తారని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదురుచూశారని, రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలపై చర్చించాలని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

సభానంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.విజయ సారధి, సహాధ్యక్షులు ఎన్.సుందరరావు, బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎం.కళాధర్, ప్రచురణల కమిటీ కన్వీనర్ ఎం.హనుమంతరావు, సిపిఎస్ కన్వీనర్ ఆదినారాయణ, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, యుటియఫ్ సీనియర్ నాయకులు విశ్వనాధం, కె.నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

ప్రకాశం

### సిపిఎస్ రద్దు హామీ అమలు ఏదీ..?

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలైనా సిపిఎస్ రద్దు పై ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి విమర్శించారు. సిపిఎస్, పిఆర్‌సి, డిఎ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్చి 3న నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద సభ నిర్వహించారు.

యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.రవి అధ్యక్ష తన నిర్వహించిన సభలో యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సిపిఎస్ రూపంలో ఉపాధ్యాయుల జీవితాలను షేర్‌మార్కెట్‌లో పెట్టారన్నారు. పెన్షను గ్యారెంటీ లేకుండా చేశారని దుయ్య బట్టారు. ప్రస్తుతం 11వ పిఆర్‌సి 1-7-2018 నుంచి అమలు చేయాల్సి ఉందన్నారు. అయినప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు.

వచ్చే బడ్జెట్ సమావేశాలలో పిఆర్‌సికి, డిఎకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అమ్మఒడి పథకం పిల్లలకు ఉపయోగకరమని అంగీకరించామని తెలిపారు. దీనికి సంబంధించిన అనేక ఆన్‌లైన్ నమోదు పనులు ఉపా ధ్యాయులతో చేయిస్తున్నారని విమర్శించారు. దీంతో చదువు చెప్పడానికి సమయం దొరకడం లేదన్నారు. ఉపాధ్యా యులు చేసే పనులు సచివాలయ

ఉద్యోగులు, ఎంఇఒ కార్యాలయంలోని సిబ్బందితో చేయించ వచ్చన్నారు. ఉపాధ్యా యులతో చేయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఉపాధ్యా యులకు అదనపు పనులు తొలగించాలని త్వరలోనే మరో ఉద్యమం చేపడ తామని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కార మయ్యే వరకూ పోరాడాలని ఉపా ధ్యాయులకు ఆయన పిలుపు నిచ్చారు.

### ఎన్ఆర్సి ఉద్యమంలో భాగస్వాములు కావాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్ఆర్సి ఉద్యమంలో ఉపాధ్యాయులు భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. సభలో ఉపాధ్యాయుల పోరాటానికి మద్దతు ఇచ్చి మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ లక్ష్య సాధన కోసం పోరాటం కొన సాగించాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మత చిచ్చు పెడుతుం దని విమర్శించారు. మత ప్రాతిపదికన విభజన చేసేందుకు ప్రజల నుంచి అనేక వివరాలు సేకరించ నున్నారన్నారు. ఎన్ఆర్సికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో భాగస్వాములు కావాలన్నారు.

### ఉద్యోగులకు అర నవరత్నం కూడా ఇవ్వలేదు

ఎన్జిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శరత్ వైసిపి ప్రభుత్వం అమలు చేసే నవరత్నాలలో అర నవరత్నం కూడా ఉద్యోగులకు ఇవ్వడం లేదని విమర్శించారు. ఉపాధ్యాయుల పోరాటానికి మద్దతిచ్చి మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓ.వీ.వీరారెడ్డి, ఎపి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రఘురామ్రెడ్డి , మినిస్ట్రీయల్ సంఘం జిల్లా నాయకలు ఎ.స్వాములు, ఎపి మోడల్ స్కూల్ అసోసియేషన్ నాయకులు బోస్బాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎం. వెంకటేశ్వరరెడ్డి, ఎపి ఎన్జిఒ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు

### గళమెత్తిన అయ్యోర్లు

మార్చి 3న యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు భారీ ర్యాలీ బోసుబొమ్మ సెంటర్నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బహిరంగ సభ నిర్వహిం చారు. ఉపాధ్యాయ సంఘం ర్యాలీని ఎమ్మెల్సీ విఠపు బాల సుబ్రహ్మణ్యం జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వైసిపి ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు.

ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్ప టికీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. కనీసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించకపోవడం శోచనీయమన్నారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ సంఘం చేస్తున్న ఈ నిరసన కార్యక్రమానికి ఆర్టిసి ఎస్డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు కట్టా సుబ్రహ్మణ్యం హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.నవ కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు రెహనాబేగం, ఎల్ఐసి నాయకులు నగేష్, యుటియఫ్ జిల్లా, రాష్ట్ర నాయకులు ఎం.సి. అచ్యుత, విజయకుమారి, ఎం.మస్తానయ్య, చలపతి శర్మ, కుమార స్వామి, దామూర్తి, వి.వి.శేషులు, శివకుమార్, ఎస్జిఓ సంఘం నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిత్తూరు

### సిపిఎస్ రద్దు హామీ ఏమయ్యింది

చిత్తూరు జిల్లా యుటియఫ్ ఆధ్వర్యంలో మార్చి 3న జిల్లా నలుమూలల నుంచి పెద్ద మొత్తంలో డిఇఓ ఆఫీసు వద్దకు చేరు కున్నారు. 11 గంటల ప్రాంతంలో ఆ ప్రాంతం మొత్తం అయ్యోర్లతో కిటకిటలాడింది. సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్నా పట్టించుకోకపోవడంపై ఉపా ధ్యాయులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ర్యాలీ అగ్రభాగాన యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.సోమచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, జిల్లా సహాధ్యక్షురాలు నిర్మల, కెఎస్బి సూర్యప్రకాష్, కోశాధికారి రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.పద్మజ, జి.శ్రీనివాసులు, కె. సదాశివరెడ్డి, జి.రాధాకృష్ణ, ఎం.సోమ శేఖర్, ఎన్.రామచంద్రయ్య, అక్రంభాషా, కత్తి శేఖర్ తదితరులు అగ్రభాగాన నిలిచారు.

యుటియఫ్ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న ఆందోళనకు సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి పి.చైతన్య, అధ్యక్షులు గంగరాజు, నాయకులు చల్లా వెంకటయ్య, ఎన్జిఓ జిల్లా అధ్యక్షులు రాఘవులు మద్ధతు ప్రకటించారు. ర్యాలీ అనంతరం డిఆర్ఓ విజయ్చందర్కు, డిఇఓ నరసింహారెడ్డిలకు వినతిపత్రం అందజేశారు.

కడప

### సిపిఎస్ రద్దు, పిఆర్సి, డిఏలు ప్రకటించాలి

సిపిఎస్ రద్దుపై మాట మరిచారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. గఫూర్ ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 3న జడ్పీ కార్యాలయం నుండి కలెక్టరు కార్యాలయం వరకు జరిగిన ర్యాలీ అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ పెరిగిన ధరలకనుగుణం గా ప్రతి ఆరు నెలలకొకసారి కేంద్ర ప్రభుత్వం ప్రకటించే డిఏకు దామాషా పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకటించాల్సి ఉంది.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ 55% ఫిట్మెంట్తో వెంటనే పిఆర్సి ప్రకటించి బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎన్జిఓ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లపై తక్షణమే ప్రభుత్వం స్పదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, గౌరవాధ్యక్షులు ఓబుల్రెడ్డి, సహాధ్యక్షులు క్రిష్ణారెడ్డి, మేరి,

కోశాధికారి మస్తానయ్య, సిపిఎస్ కన్వీనర్ మురళి, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, రవికుమార్, దావుద్దీన్, శ్రీనివాసులు, చెన్నయ్య, శశిధర్, చెరుకూరి శ్రీనివాసులు, నాగార్జున రెడ్డి, రవీంద్రుడు, వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కౌన్సిలర్ చెంగల్‌రాజు, రామాంజనేయులు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సహాధ్యక్షులు రాహుల్, వివిధ మండలాల నాయకులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కర్నూలు

**సిపిఎస్ రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోతే రాబోయేరోజుల్లో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి శ్రీనివాస రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఎలు, పిఆర్‌సి అమలు చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి వేలాది మంది ఉపాధ్యాయులతో మహా ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన కలెక్టరేట్ వరకు సాగింది.

అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జె.ఎల్లప్ప అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి మాట్లాడుతూ ఉద్యోగులకు పెండింగ్ డిఎ బకాయిలను విడుదల చేసేందుకు ఆర్థిక శాఖకు ఆదేశాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల ధర్నాకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, జిల్లా సీనియర్ నాయకులు బి. రామాంజనే యులు సంఘీభావం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను యుటిఎఫ్ ప్రతినిధి బ ృందం కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి జె సుధాకర్, సీనియర్ నాయకులు ఎన్.నర్సింహుడు, కోశాధికారి జి. హేమంత కుమార్, సహాధ్యక్షులు ఎస్ఎం.జయరాజు, ఎన్ఎండి రఫీక్, జిల్లా నాయకులు యుఆర్ఎ రవికుమార్, కృష్ణమూర్తి, ఎటి తిమ్మన్న, యోహోషువా, ముర్తు జావలి, అబ్దుల్ లతీఫ్, మద్దిలేటి, సిహెచ్ వీరారెడ్డి, హనుమంతు, శాంతిప్రియ తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం

**ఉత్సాహంగా ఉపాధ్యాయుల ర్యాలీ-బహిరంగ సభ**

యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, 4 విడతల కరువుభత్యం బకాయిలు విడుదల చేయాలని భారీ ర్యాలీ, బహిరంగ సభను నిర్వహించడమైనది. జిల్లా అధ్యక్షులు యస్.జయచంద్రారెడ్డి అధ్యక్షతన ర్యాలీ సమావేశాలు నిర్వహించ బడినది. ర్యాలీ అనంతపురం ఆర్ట్స్ కళాశాల నుండి టవర్ క్లాక్ మీదుగా సప్తగిరి స్కూల్, కలెక్టర్ కార్యాలయం ఎదుట బహిరంగ సభ జరిగింది.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్ రద్దు చేయాలన్నారు. పాదయాత్రలోను, ప్రమాణ స్వీకారం సందర్భం లోను సిపిఎస్ రద్దు చేస్తామని ప్రకటించి రద్దు చేయకపోవడం అన్యాయమన్నారు.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ.520002.

ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

## ఐక్యఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| విడి పత్రిక | రూ. | 15.00 |
| సంవత్సరం చందా | రూ. | 150.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. | 650.00 |
| దశాబ్ది చందా (10 సం॥లు) | రూ. | 1250.00 |

## ఐక్యఉపాధ్యాయలో ప్రకటన రేట్లు

| | | |
|---|---|---|
| 4వ కవర్ పేజీ (కలర్) | రూ. | 30,000.00 |
| 2,3 కవర్ పేజీ (కలర్) | రూ. | 20,000.00 |
| లోపలి పేజీ (బ్లాక్ & వైట్) | రూ. | 10,000.00 |
| ॥ ఆప్షనల్ | రూ | 11,000.00 |

రాష్ట్ర కార్యదర్శులు యం.సుధాకర్, కె.సురేష్ కుమార్‌లు మాట్లడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలని, రాబోవు బడ్జెట్ సమావేశాల్లో పిఆర్‌సి అమలు చేయాలి, అలాగే 4 విడతల కరువుభత్యం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌జిఓ నాయకులు అతావుల్లా, పెన్షనర్ల సంఘం నుంచి పెద్దన్న గౌడ్ మాట్లాడుతూ పోరాటాలతోనే మనము దేన్నైనా సాధించుకోవా లన్నారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.జయచంద్రారెడ్డి, ఎస్.వి.వి. రమణయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిలాన్, సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ యుటియఫ్ ఆధ్వర్యం లో అనేక పోరాటాల ద్వారా అనేక సమస్యలు పరిష్కరించారని మునుముందు ఉపాధ్యాయులు ఎదుర్కొనబోయే సమస్యలకు పోరాటాలే శరణ్యమన్నారు.

ఈ కార్యక్రమంలో నాగేంద్ర, గోవిందరాజులు, సరళ, కోటేశ్వ రప్ప, రామకృష్ణ చౌదరి, రఘురామయ్య, మాలింగప్ప, నరసింహప్ప, అశ్వత్తప్ప, మోహన్‌బాబు, సుధాకర్, హనుమంతరెడ్డి, లింగమయ్య, దేవేంద్రమ్మ, అనిల్‌కుమార్, ఈశ్వరయ్య, ఓబులేసు, చంద్రశేఖర్ నాయుడు తదితరుల ఆధ్వర్యంలో 1200మందిపైగా నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

ఉద్యమవార్తలు

# పోస్ట్ కార్డు ఉద్యమం

శ్రీకాకుళం

### సిపిఎస్‌ను తక్షణమే రద్దు చేయాలి

**కొత్తూరు :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు అన్నారు. స్థానిక పాఠశాల -1లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని కోరుతూ పోస్టుకార్డు ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

**రేగిడి :** కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాత విధానం ద్వారా పెన్షన్‌ను అమలు చేయాలని యుటియఫ్ మండలశాఖ అధ్యక్షులు దన్నాన రామారావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కాగితాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆకీరు మల్లేశ్వరరావు, గార రాంబాబు, తాతన్నాయుడు, వైకుంతరావు, చంద్రశేఖర్, కిశోర్, సింహాచలం, విజయమ్మ, జ్యోతి, రాంకుమార్, రాంబాబు, సుధాకర్, మురళి, ప్రభాకర్ పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు కోరుతూ పోస్టుకార్డు ఉద్యమం

**సోంపేట :** సిపిఎస్ రద్దు కోరుతూ పోస్టుకార్డు ఉద్యమం చేప డుతున్నట్లు యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు తెలిపారు. సోంపేటలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఫిబ్రవరి 20న పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు.

విజయనగరం

### బహిరంగ సభను విజయవంతం చేయండి

**గంట్యాడ :** జిల్లాలో మార్చి 3వ తేదీన చేపట్టనున్న ర్యాలీ, బహి రంగ సభను విజయవంతం చేయాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు జె.రమేష్ పట్నాయక్ పిలుపునిచ్చారు. పెదమజ్జిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామ సమయంలో ర్యాలీకి సంబంధిం చిన పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ ఎస్.శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం విజయలక్ష్మి, మండల నాయకులు సోమరాజు, ప్రదీప్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోస్ట్‌కార్డ్ క్యాంపెయిన్

**సాలూరు :** రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సిపిఎస్ రద్దుచేయాలని, పిఆర్‌సి అమలు, 4 డిఏలు విడుదల చేయాలని పోస్టుకార్డు ఉద్యమాన్ని సాలూరులో చేపట్టారు. జిల్లా సహాధ్యక్షులు విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజమణి, మండల ప్రధాన కార్యదర్శి మన్మధరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మహాలక్ష్మి, మేరీగోల్డ్, గౌరిశంకర్, జగదీష్, సహాధ్యక్షులు సత్యన్నారాయణ, లక్ష్మీ, యుటియఫ్ నేతలు కృష్ణమూర్తి, నెహ్రూ పాల్గొన్నారు.

విశాఖపట్నం

### పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**చింతలగ్రహారం :** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, బకాయి పడ్డ 4 డిఏలు, పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ యుటియఫ్ పిలుపుమేరకు పోస్ట్‌కార్డు ఉద్యమం మరియు మార్చి 3వ తేదీన అన్ని జిల్లా కేంద్రాలలో జరగబోవు ర్యాలీ-బహిరంగ సభల్లో ఎక్కువమంది ఉపాధ్యాయులు పాల్గొని పోరాటాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలగ్రహారంనందు జరిగిన పోస్ట్‌కార్డు క్యాంపెయిన్‌లో రాష్ట్ర కార్యదర్శి ఎస్‌ఎస్ నాగమణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చినబ్బాయి పాల్గొనడం జరిగింది.

తూర్పుగోదావరి

### పోస్ట్‌కార్డ్ క్యాంపెయిన్

**శివకోడు :** పాదయాత్ర సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయులు ఫిబ్రవరి 27న జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, శివకోడునందు పోస్ట్‌కార్డు క్యాంపెయిన్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, మట్టపర్తి నరసింహారావు, సిహెచ్ లీలావతి, కె.సరస్వతి, గంగాధరరావు, కె.వి.వి.ఎస్.ఎన్.రాజు, నయినాల నాగేశ్వరరావు, గ్రంధి శ్రీనివాస్, గుత్తుల జ్యోతి, కె.ఎం.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

### పోస్ట్‌కార్డ్ ఉద్యమంలో ట్రెజరీ ఉద్యోగులు

**రాజోలు :** పాదయాత్ర సందర్భంగా సిఎం జగన్ ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చేయాలని కోరుతూ రాజోలు మండలంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎం.ఆర్.ఓ ఆఫీస్ స్టాఫ్ మరియు సబ్ ట్రెజరీ ఆఫీస్ స్టాఫ్ అందరూ పోస్టకార్డు ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దొంగ సత్యన్నా రాయణ, సబ్ ట్రెజరీ ఆఫీసర్ శీలం శ్రీనివాస్, అక్కమాంట, భాస్కర్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బైక్ ర్యాలీ

**రాజోలు :** యుటియఫ్ మండల శాఖ అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజోలు, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి నాలుగు మండలాల యుటియఫ్ సభ్యులు స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు బైక్‌ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కట్టా సురేష్‌కుమార్, మండలశాఖ అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు దుర్గాప్రసాద్, ప్రధానకార్యదర్శి దొంగ

సత్యనారాయణ అడబాల కాశీ, అప్పారి దుర్గాప్రసాద్, కె.ఫణీంద్ర కుమార్, కె.శివరామకృష్ణ, కె.శ్రీనివాస్, సిహెచ్ కేశవరావు, జి.రాజ బాబు, కట్టా రామదుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి

### సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**భీమవరం :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పిఆర్‌సి, నాలుగు విడతల డిఏ విడుదల చేయాలని యుటియఫ్ పశ్చిమగోదావరి జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి అన్నారు. ఫిబ్రవరి 26న శిక్షణ పొందుతున్న భీమవరం మండల ఉపాధ్యాయులను ఉద్దేశించి యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి, జిల్లా కార్యదర్శులు సిహెచ్.పట్టాభిరామయ్య పిఎస్ విజయరామరాజు మాట్లాడటం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు బిఐవిడి రాజ్యలక్ష్మి, జె.విజయమూర్తి, జి.సూర్యనారాయణ, పి.రమేష్‌బాబు, డి.కనకయ్య, పి.రతన్‌కుమార్, కె.రాము తదితరులు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీలు, బహిరంగ సభ పోస్టర్‌ను ప్రదర్శించి ఎస్‌సిహెచ్‌బిఆర్ఎం హైస్కూలు ఉపాధ్యాయ సిబ్బందిని కలిసి పోస్టుకార్డు క్యాంపెయిన్‌ని విజయవంతం చేసి, ఏలూరులో జరిగే మహార్యాలీ, బహిరంగ సభలో పాల్గొనాలని వివరించడం జరిగింది.

### పోస్టుకార్డు ఉద్యమం

**కాళ్ళ :** యుటియఫ్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు కాళ్ళ మండలంలో ముఖ్యమంత్రికి సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని, పెండిగ్‌లో వున్న 4 విడతల డిఏలు ఇవ్వాలని పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు రాజేంద్రబాబు, అధ్యక్షుడు జి.రామకృష్ణ రాజు, ప్రధానకార్యదర్శి సురేష్, సీనియర్ నాయకులు పి.శ్రీరామ కృష్ణ, బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా

### ఉపాధ్యాయుల ఉద్యమం

**రెడ్డిగూడెం :** యుటియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మార్చి 3వ తేదీన మహార్యాలీ, బహిరంగసభ నిర్వహించనున్నట్లు యుటియఫ్ మండల శాఖ కార్యదర్శి మల్లాది తిరుపతిరావు కార్డు క్యాంపెయిన్ సందర్భంగా తెలిపారు. యుటియఫ్ రెడ్డిగూడెం మండల శాఖ గౌరవాధ్యక్షులు డి.శేషగిరి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.బాలకోటేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు భవానీ, భిక్షాలు, రఘుబాబు, రాము, ఎస్.కొండలరావు, ఆంజనేయులు, జి.సరిత, శ్రీనివాసరావు, లత, పాపాయమ్మ పాల్గొన్నారు.

**హనుమాన్ జంక్షన్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, డిఏల మంజూరు వంటి సమస్యలపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు.

యుటియఫ్ బాపులపాడు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీరవల్లి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి.వి.నాయక్, ఎం.ఎస్.ఆర్.ప్రసాద్, జమలయ్య, రమణ గోపాల్, శ్రీనివాసరావు, గిరిజ రమణ, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొని పోస్టుకార్డు ఉద్యమానికి మద్దతు తెలిపారు.

కడప

### పిఆర్‌సిని ప్రకటించాలి - సిపిఎస్ రద్దు చేయాలి

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ప్రకటించి అమలు చేయాలని, బకాయి వున్న నాలుగు విడతల కరువు భత్యాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పోస్ట్‌కార్డ్ ఉద్యమం ఫిబ్రవరి 13 మరియు 29న యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ చేపట్టారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, దావుద్దీన్, జిల్లా సహాధ్యక్షురాలు రూతుమేరి, ఆడిట్ కన్వీనర్ రమణ, నాయకులు నాగేశ్వరరావు, సుబ్బారెడ్డి, జెవివి జిల్లా ప్రధానకార్యదర్శి దేవదత్తం, చంద్రశేఖర్, మహిళా నాయకులు గౌసియా తదితరులు పాల్గొన్నారు. సిపిఎస్ కన్వీనర్ తుపాకుల మురళి పాల్గొన్నారు.

కర్నూలు

### సిపిఎస్ రద్దుకోసం పోస్టుకార్డు ఉద్యమం

**ఆదోని రూరల్ :** ఎన్నికలముందు ఇచ్చిన హామీమేరకు కాంట్రి బ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, పిఆర్‌సి, డిఏలు ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పట్టణం, మండలంలోని పాఠశాలల్లో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. యుటియఫ్ పట్టణ నాయకులు సునీల్ రాజ్‌కుమార్, గిరిరాజ్, వెంకటేష్, విరుపాక్షి, ఇస్వీ ఉపాధ్యాయులు గాదిలింగన్న, సూర్యనాయక్, మల్లికార్జున, మధు, ఉమాదేవి, హరిత పాల్గొన్నారు.

**ఆదోని పట్టణం :** పట్టణశాఖ ఆధ్వర్యంలో యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సిపిఎస్ రద్దు చేయాలి, వెంటనే పెండిగ్‌లో వున్న డిఏలు ప్రకటించాలని అదే విధంగా పిఆర్‌సిని అమలు చేయాలని ముఖ్యమంత్రికి పోస్ట్‌కార్డులు పంపించారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ పట్టణ నాయకులు విరుపాక్షి, సునీల్‌రాజ్, గిరిబాబు, రెహమాన్, వెంకటేష్, మల్లికార్జున, నాగేష్, రాముడు, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**పగిడ్యాల :** మండలంలోని లక్ష్మాపురంలో సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని, నాలుగు విడతల కరువు భత్యం విడుదల చేయాలని కోరుతూ సిఎంకు పోస్టుకార్డులు లేఖలు యుటియఫ్ మండలశాఖ ప్రధానకార్యదర్శి షంషేర్ ఖాన్ పంపుతున్నామని తెలిపారు.

ఐక్య ఉపాధ్యాయ
ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

# కథలు, కవితలు పోటీలు 2020

యుటియఫ్ 45వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని సృజనాత్మక, అభ్యుదయ సాహిత్యాన్ని అభివృద్ధిపరచి పాఠకులకు అందించాలనే లక్ష్యంతో ఐక్యఉపాధ్యాయ 'కథలు-కవితలు" పోటీలు 2020ను నిర్వహిస్తున్నది.

**కథలు/కవితలు**

- అభ్యుదయ, వర్తమాన సామాజిక అంశాలకు సంబంధించినవై వుండాలి.
- సామాజిక ప్రయోజనం కలిగిన ఏ అంశాన్నైనా కథా వస్తువుగా ఎంచుకోవచ్చు.
- కథ ఐక్యఉపాధ్యాయలో ప్రచురణకు 2 1/2 పేజీలకు (సుమారు 1200 పదాలు) మించకూడదు. ఏ4 సైజు పేపర్‌పై పేజీకి ఒకే వైపున వ్రాయాలి లేదా టైపు చేసి పంపాలి.
- కవితలు గరిష్టంగా 30 లైన్లకు మించకూడదు. దీర్ఘ కవితలు పరిశీలించబడవు.
- అనుకరణలు, అనువాదాలు, పేరడీలు, కాపీలు కాకూడదు. ఆ మేరకు ధృవీకరించాలి.
- ఒకే రచయిత ఎన్ని కథలు, కవితలైనా పంపవచ్చు.
- ఉపాధ్యాయేతర రచయితలు, కవులు కూడా రచనలు పంపవచ్చు.
- ఐక్యఉపాధ్యాయకు మాత్రమే పంపించాలి. ఫలితాలు ప్రకటించే వరకు వాటిని ఏ ఇతర పత్రికలకు పంపకూడదు.
- ఉత్తమ కథలకు, కవితలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వ బడతాయి. అలాగే ఐక్యఉపాధ్యాయలో ప్రచురిస్తాము. మిగిలిన వాటిలో ప్రచురణకు స్వీకరించిన వాటిని సమయానుకూలంగా పత్రికలో ప్రచురిస్తాము. సమాచారం రచయితలకు తెలియజేస్తాము.
- ఫలితాలు వెల్లడించిన అనంతరం ప్రచురణార్థం కాని కథలు, కవితలు రచయితలకు తిప్పి పంపబడవు.
- రచనతోపాటు ఫోటో, రచయిత చిరునామా, ఫోన్ నంబరు, ఇ-మెయిల్ ఐడి పంపించాలి.
- రచనలు ఐక్యఉపాధ్యాయకు చేరాల్సిన చివరి తేదీ 31.03.2020 వరకు పోస్ట్ లేదా ఇ-మెయిల్ : ikyopadhyaya1975@gmail.com ద్వారా పంపవచ్చు.

**బహుమతులు**

| కథలకు | | కవితలకు | |
|---|---|---|---|
| ప్రథమ బహుమతి | రూ. 5000/- | ప్రథమ బహుమతి | రూ. 1500/- |
| ద్వితీయ బహుమతి | రూ. 4000/- | ద్వితీయ బహుమతి | రూ. 1200/- |
| తృతీయ బహుమతి | రూ. 3000/- | తృతీయ బహుమతి | రూ. 1000/- |

**పంపవలసిన చిరునామా**

**ఐక్యఉపాధ్యాయ**
చెన్నుపాటి భవన్, పాలపర్తివారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-02

(7వ పేజీ తరువాయి)

అమలు కావడంలో అనేక లోపాలు జరుగుతున్నాయి. అందుకు నిర్భయ హంతకుల ఉరి పలుమార్లు వాయిదా పడటమే నిదర్శనం. చట్టాలు సరిగా అమలు కాకపోవడానికి కావాల్సిన బడ్జెట్, వనరులు ప్రభుత్వాలు కేటాయించకపోవడం పెద్దలోపం. జండర్ బడ్జెట్ లేనేలేదు.. ఎన్నో ఏళ్లుగా అడుగుతున్నా ఆ దిశగా పాలకులు ప్రయత్నమే చేయడం లేదు. పోలీసువ్యవస్థ సైతం సరిగా లేదు. కోర్టుకు వెళ్లిన తర్వాతా అత్యాచారాలకు, హింసకు, హత్యలకు గురైన మహిళలకు తగిన సాక్ష్యాలు లేవంటూ న్యాయం జరగడం లేదు. అన్ని రంగాలలో సమానహక్కులు లేని పరిస్థితి ఉంది. అందుకే చట్టాలు తెచ్చుకోవడమే కాదు.. అమలు కోసం మనం పోరాటం చేయాల్సిందే!

**లైంగిక వేధింపులపై కమిటీలేవి?**

రాజ్యాంగంలోని చట్టాలపై అవగాహన లేదు. స్త్రీలపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా ఎన్ని కంపెనీలు ఇంటర్నల్ కమిటీలు పెట్టారన్న దానికి మౌనమే సమాధానం. సుప్రీంకోర్టు ప్రత్యేకంగా ఆదేశించినా నేటికీ అమలుకు నోచుకోకపోవడం మహిళల పట్ల ఈ సమాజం ఎంత బాధ్యతగా ఉందో అర్థమవుతోంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సహకారం విషయంలో ప్రభుత్వాలు సహకరిస్తున్నా మని అంటున్నా అది అందరికీ జరగడం లేదు. ఉన్నత స్థానాలో మహిళలకు స్థానం ఉండడం లేదు. తక్షణం

ఆ దిశగా అసమానతల్ని తొలగించాల్సిన ఆవశ్యకత ఉంది.

**ఎవరి చేతుల్లో ఉంది?**

అంబేద్కర్ స్త్రీ-పురుష సమానత్వం, కులాల సమానత్వం-ఇలా అన్నింటికి సంబంధించి అద్భుతంగా భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లనూ సమాజంలో హెచ్చుతగ్గులు లేకుండా సమానంగా ఉండాలని చేపట్టారు. అయితే రాజ్యాంగం అనే ఆయుధం ఎవరి చేతుల్లో ఉన్నదన్నది కూడా ప్రధానమైనదే! దీన్నిబట్టి మన రాజ్యాంగం ఎవరి చేతుల్లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అమలు చేసే వ్యవస్థ వైఫల్యం చెందడమూ చూస్తున్నాం. సమాజంలో అసమానతలు వేళ్లూనుకుని ఉన్నాయి. సమానత్వ భావన ప్రజలలో రేకెత్తించాలంటే బలమైన చైతన్యాన్ని సమాజంలో తీసుకురావాలి. వర్గానికి, కులానికి సంబంధించిన అసమానత ధోరణులు పోవాలంటే శక్తిమంతమైన, ఐక్యమైన, బలమైన ఉద్యమం రావాలి. ప్రభుత్వం నుంచీ గట్టి మద్దతు రావాలి. రెండు నాల్కల ధోరణి పోవాలి.

రాజ్యాంగంలో అన్నీ రాసుకున్నాం. కానీ దాని ఫలాలు మాత్రం కొందరే అనుభవిస్తున్నారు. ఉదాహరణకు ప్రాథమిక హక్కులు ఎంతమంది ప్రజలు, అందులోనూ స్త్రీలు, పిల్లలు వాస్తవంగా పొందుతున్నారు? మనది పురుషాధిక్య సమాజం. అందులో మార్పు రానంతవరకూ మానవహక్కులు అన్నీ కాగితాలకే పరిమిత మవుతాయి. మహిళలపై, పిల్లలపై తీవ్ర హింసతోపాటు మానవ హక్కుల గురించి మాట్లాడేవారిని అనుమానంగా చూస్తున్నారు. పేద ప్రజలు, మైనారిటీలు, స్త్రీలు, అసమానతలు ఎదుర్కొంటున్నారు. లింగవివక్ష వల్ల, పితృస్వామ్య వ్యవస్థకు తోడు ప్రపంచీకరణ ప్రభావంతో వీరినీ వస్తువులుగా చూస్తూ లైంగికంగా దోపిడీ చేస్తున్నారు. అందుకు ఒక్క గొంతుక కాదు.. శతకోటి గొంతులు పైకి లేవాలి. మీకు అర్థమవు తుందా?

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు మే 31న ఉద్యోగ విరమణ చేయు చున్నారు. వారు ఎన్ని సిఎల్‌లు వాడుకోవచ్చు? దామాషా గా వాడుకోవాలని అంటున్నారు. సరియైనదేనా? **– సి.రమణమూర్తి,** కడప

**జవాబు : సరియైనది కాదు. పర్మినెంట్ ఉద్యోగి సెలవులను దామాషాలో వాడుకోవాలనే ఉత్తర్వులు ఏవి లేవు. అందువలన మొత్తం వాడుకోవచ్చు.**

**ప్రశ్న** : నేను 01.11.2002న పదోన్నతి పొంది ప్రస్తుతం 46060 మూలవేతనంలో ఉన్నాను. నా స్నేహితుడు 23.11.2005న ఎస్ఏగా నేరుగా నియామకం పొంది అతను కూడా ప్రస్తుతం 46060/–గా ఉన్నాడు. స్టెప్అప్ పొందవచ్చునా? **– కె.వేణుకింగ్**

**జవాబు : వీలుకాదు. స్టెప్అప్ నిబంధనల ప్రకారం అవకాశం లేదు.**

**ప్రశ్న** : నేను 2012 డిసెంబర్ 29న పిహెచ్ (ఒహెచ్)–జి కేటగిరి లో ఎస్‌జిటిగా ఉద్యోగం పొందాను. నాకు ప్రమోషన్ రావడానికి ఇంకా ఎంత సమయం పట్టవచ్చు? – **చిక్కాలి శ్రీను,** వెంటూరు, **తూ॥గో॥**

**జవాబు : ప్రమోషన్లు జిల్లాల వారీగా ఉంటాయి. మీకు సంబంధించిన సమాచారము మీ జిల్లా యుటియఫ్ బాధ్యుల ద్వారా పొందగలరు.**

**ప్రశ్న** : ఏపిజిఎల్ఐ పెంపుదల ఎప్పుడు చేసుకోవచ్చు? **– బి.కిరణ్మయి,** నెల్లూరు

**జవాబు : ఉద్యోగంలో చేరిన మొదటి నెలలో మూలవేతనమునకు అనుగుణంగా మాత్రమే మినహాయింపు చేయాలి. తదుపరి మూలవేతనములో 20% మించకుండా ఎప్పుడైనా పెంపుదల చేసుకోవచ్చు. అయితే మూలవేతనమునకు సంబంధించిన ప్రీమియమునకు మాత్రం తగ్గకుండా చూసు కోవాలి.**

**ప్రశ్న** : సిపిఎస్ నుండి ఋణముపొందే విధానాన్ని తెలుపగలరు. **– కె.వి.సత్యనారాయణ, అమలాపురం**

**జవాబు : పూర్తి వివరములకు ఫిబ్రవరి 2018, నవంబర్ 2018, ఫిబ్రవరి 2020 మాసం ఐక్యఉపాధ్యాయ పత్రికలను పరిశీలించండి.**

**ప్రశ్న** : రక్తదానం చేసిన ఉపాధ్యాయునికి ఎన్ని రోజులు ప్రత్యేక సెలవు మంజూరు చేస్తారు. **– ఎస్.వీరరాజు, నల్లజర్ల**

**జవాబు : జిఓ ఎంఎస్ నం.137 మెడికల్; తేది.23.02.1984 ప్రకారం రక్తదానం చేసిన సందర్భంలో ఆ ఒక రోజుకు స్పెషల్ క్యాజువల్ సెలవు మంజూరు చేయబడుతుంది.**

**ప్రశ్న** : ఎస్ఎస్‌సి పరీక్షలలో ఇన్విజిలేటర్లుగా విధులు నిర్వహించిన వారికి టిఏ, డిఏలు చెల్లించడం లేదు. సరియైనదేనా? **– పి.కె.నరసింహం, కర్నూలు**

**జవాబు : టిఏ నిబంధనల ప్రకారము ఉపాధ్యాయుడు పనిచేస్తున్న పాఠశాల నుండి 8 కి.మీ. కన్నా ఎక్కువ దూరంలో విధులు కేటాయిస్తే తప్పనిసరిగా టిఏ, డిఏలు చెల్లించాలి.**

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు మొదటి బిడ్డకు పితృత్వ సెలవు వాడుకోలేదు. రెండవ బిడ్డకు వాడుకున్నారు. మూడవ బిడ్డకు కూడా వాడుకోవచ్చునా? **– శ్రీనివాసరావు,** నెల్లిమర్ల

**జవాబు : జిఓ నం.231 ఆర్థిక; తేది.16.09.2005 ప్రకారం పితృత్వ సెలవు జీవించి వున్న ఇద్దరు పిల్లల వరకు మాత్రమే వర్తిస్తుంది.**

**ప్రశ్న** : 2020 జనవరి మాసంలో చికిత్సపొందిన ఉపాధ్యాయునికి మెడికల్ రీయింబర్స్‌మెంట్ వర్తించదని అంటున్నారు. వాస్తవమేనా? **– పి. శ్రీలేఖ, అనంతపురం**

**జవాబు : మెడికల్ రీయింబర్స్‌మెంట్ 31.12.2019తో ముగిసింది. కొనసాగింపు ఉత్తర్వులు వస్తే తప్ప ఈ ఉపాధ్యాయునికి మెడికల్ రీయింబర్స్‌మెంట్ వర్తించదు.**

**సీనియర్ పాత్రికేయులు**

## పొత్తూరి వెంకటేశ్వర రావు కన్నుమూత



ప్రముఖ సీనియర్ పాత్రికేయులు పొత్తూరి వెంకటేశ్వరరావు (86) కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బంజారాహిల్స్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2020 మార్చి 5 ఉ॥ తుదిశ్వాస విడిచారు.

ఫిబ్రవరి 8,1934లో గుంటూరులో జన్మించిన పొత్తూరి వెంకటేశ్వరరావు 50 ఏళ్ల పాటు పత్రికా రంగంలో సేవలందించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆయన ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా పనిచేశారు. 1957లో ఆంధ్రా జనత పత్రికతో ఆయన ప్రస్థానం మొదలైంది. తెలుగు జర్నలిజంలో తనదైన ముద్ర వేసిన పొత్తూరి వెంకటేశ్వరరావు ఈనాడు, ఉదయం,ఆంధ్రభూమి, వార్తా పత్రికల్లో పనిచేశారు. ఆయన మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ సంతాపం వ్యక్తం చేసింది.

### ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**డోన్ :** డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాతపేటనందు జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, డోన్ మండల యుటియఫ్ అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, మండల శాఖ ప్రధానకార్యదర్శి ఎన్ఎస్ బాబు ఆధ్వర్యంలో సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని, 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి, 4 విడతల కరువు భత్యాన్ని వెంటనే అమలు చేయాలని పోస్టుకార్డ్ ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకటేశ్వర గౌడ్, ప్రధానోపాధ్యాయులు రామచంద్రుడు, అయ్యన్న, కళావతి, సత్యనారాయణ పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు.

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**ఎమ్మిగనూర్ టౌన్ :** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఎన్.నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్పలు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పోస్ట్‌కార్డులు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్‌సిని అమలు చేసి బకాయి వున్న డిఏలు మంజూరు చేయాలని కోరారు. 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లారెడ్డి, నాగరాజు, రాఘవేంద్ర, దావీదు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### బైక్ ర్యాలీ

**ఎమ్మిగనూరు :** ఉద్యోగులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.నాగమణి ఆరోపించారు. ఎమ్మిగనూరు యుటియఫ్ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్ర, మల్లికార్జున, పాల్, దేవపాల్, పెద్దారెడ్డి, భాగ్యరాజు, కౌలన్న, గురుస్వామి, రవి కుమార్, రాజు, ప్రసాద్, రామాంజినేయులు, ఖయ్యూం, రాంమోహన్ చిన్న యల్లప్ప, వేణుగోపాల్ పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దుకోసం యుటియఫ్ పోరుబాట

**టాప్పరి :** నూతన పింఛను విధానం (సిపిఎస్) రద్దు చేయాలని, పిఆర్‌సితోపాటు పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డిఏ సాధన కోసం యుటియఫ్ పోస్టుకార్డు ఉద్యమానికి పిలుపునిచ్చినట్లు యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవపాల్ తెలిపారు. యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి నరసింహులు, సీనియర్ నాయకులు అబ్దుల్ సలార్, నాయకులు రాముడు పాల్గొన్నారు.

**కౌతాళం :** సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఏల సాధన కోసం పోస్టు కార్డు ఉద్యమం చేపడు తున్నామని యుటియఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో పోస్టుకార్డుల ద్వారా నిరసన వ్యక్తం చేశారు. యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ అబ్దుల్ సీలం, మంగరాజు, బసవరాజు, నారణప్ప పాల్గొన్నారు.

**పెద్దకడబూరు :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సిపిఎస్‌ను రద్దు చేయాలని యుటియఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా యుటియఫ్ నాయకులు కౌలన్న, ప్రసాద్, రాజులు మాట్లాడారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలంటూ ఉద్యమం

**గోనెగండ్ల :** యుటియఫ్ నాయకులు విజయ్‌కుమార్, నాగేశ్వర రావు, రామ్మోహన్‌రావు గోనెగండ్ల ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 17న పోస్టుకార్డు ఉద్యమం చేశారు. ఈ కార్యక్రమంలో నరసింహుడు జిక్రియా, పాల్, లింగన్న, రామన్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల పోస్టుకార్డు ఉద్యమం

**కోడుమూరు :** సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఏ విడుదల కోరుతూ కోడుమూరు జడ్పీ బాలుర, బాలికల పాఠశాలలో యుటియఫ్ అధ్యక్ష, కార్యదర్శులు మద్దిలేటి బాబు, నవీనపాటి, యాదవ్ నేతృత్వంలో పోస్టుకార్డులు ఉద్యమం చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస యాదవ్, రాజకుమారి, ఉపాధ్యాయులు అబ్రహాం, అలీఖాన్, లక్ష్మీ కాంతం, శ్రీనివాసులు, సలోమి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**సంజామల :** సిపిఎస్ రద్దు, పిఆర్‌సి, డిఏ విడుదల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద పోస్టు కార్డు ఉద్యమాన్ని యుటియఫ్ జిల్లా కౌన్సిలర్ వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, వరప్రసాదరావు, నరసింహుడు, ఉపాధ్యాయులు మేడా హరిప్రసాద్, యుటియఫ్ నాయకులు నబీరసూల్, కిరణ్, ప్రసాద్, విజయ్, మదార్ వలి తదితరులు పాల్గొన్నారు.

### పోస్ట్‌కార్డు ఉద్యమం ప్రారంభం

**ప్యాపిలి :** సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 55% ఫిట్‌మెంట్ తో 11వ పిఆర్‌సి అమలు చేయాలని, పెండింగ్‌లో వున్న నాలుగు విడతల డిఏలు మంజూరు చేయాలని కోరుతూ యుటియఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.ఆర్.సి.భవనంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశం అనంతరం పోస్ట్‌కార్డ్ విడుదల చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్, మండల శాఖ ప్రధానకార్యదర్శి నరసింహారెడ్డి, సీనియర్ కార్యకర్తలు భాస్కరరెడ్డి, విజయకుమార్, కోశాధికారి మోహన్, అనురాధ, శశికళ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు కొరకు సంతకాల సేకరణ

**తుగ్గలి :** యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల కేంద్రమైన తుగ్గలిలో స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంనందు పోస్టు కార్డు ఉద్యమంలో భాగంగా ముఖ్యమంత్రికు సిపిఎస్ రద్దు మరియు పిఆర్‌సి, డిఏల వంటి వాటిగురించి పోస్ట్‌కార్డ్స్‌పై సంతకాల సేకరణ కార్యక్రమంను ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు పోస్ట్‌కార్డు ఉద్యమం

**గూళ్యం :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం, పాదయాత్ర సమయంలో సిపిఎస్ రద్దుపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మార్చిలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యంలో మండల శాఖ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమం చేపట్టారు.

### పోస్టుకార్డు ఉద్యమం

**వజ్రకరూరు :** యుటియఫ్ వజ్రకరూరు మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, నాలుగు విడతల కరువుభత్యం సమస్యలపై పోస్టుకార్డులు ముఖ్యమంత్రికి పంపే కార్యక్రమాన్ని వజ్రకరూరు మండలంనందు జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధానకార్యదర్శి దస్తగిరి, జిల్లా కౌన్సిలర్‌లు శేఖర్, నరసింహులు, మోహన్‌బాబు, కార్యదర్శులు మల్లీశ్వరి, పావన మురళి, శివప్రసాద్, రామచంద్ర, యుటియఫ్ సభ్యులు మరియు కార్యకర్తలు నాగరాజు, గోవిందప్ప, సత్యనారాయణ, కృష్ణ, గోవిందు నాయక్, కృష్ణమూర్తి, సురేఖబాయ్, మరియా రోజా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సహాధ్యక్షులు శ్రీదేవి, జయరాములు, కోశాధికారి మైలార్‌లింగ్, రాంబాబు, గోపాల్ నాయక్, ఈశ్వరి, ఆంజనేయులు, మహబూబ్‌భాషా, సుధాకర్, రంగస్వామి, శ్రీహరి, వేణుగోపాల్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం

### ఉపాధ్యాయుల సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమం

**ధర్మవరం :** సిపిఎస్ రద్దు, పిఆర్‌సి ప్రకటించాలని, నాలుగు విడతల డిఏలను విడుదల చేయాలని పోస్టుకార్డు ఉద్యమం ధర్మవరం పట్టణ యుటియఫ్ శాఖ ఆధ్వర్యంలో రైల్వే బాలుర ఉన్నత పాఠశాల నందు ప్రారంభమైనది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా యుటియఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి హాజరైనారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం పట్టణ యుటియఫ్ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాంప్రసాద్, హరికృష్ణ, జిల్లా కౌన్సిలర్స్ రామకృష్ణనాయక్, లక్ష్మమయ్య, నాయకులు రామాంజినేయులు, హరిశంకర్, రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దు చేయాలి

**ఉరవకొండ :** సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, నాలుగు విడతల కరువుభత్యం మంజూరు తదితర డిమాండ్లపై పోస్ట్‌కార్డు ఉద్యమం యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండనందు రాష్ట్ర కార్యదర్శి యం.సుధాకర్, జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి ప్రారంభించారు.

వజ్రకరూరు, విడపనకల్లు, ఉరవకొండ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు ఉరవకొండ జోన్ నాయకులు, కార్యకర్తలు దస్తగిరి నాగరాజు, రఘు, శ్రీధర్, వేణు, రాజశేకర్, నరసింహుల, శ్రీనివాసుల, కృష్ణ ప్రసాద్, శివ, సురేంద్ర, సుధాకర్, మైలార్ లింగ సంజీవ, బండయ్య, జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

– సంపాదకవర్గం

## ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్ **: ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

– సంపాదకవర్గం

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచనలు అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ"లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబర్ పంపండి.

– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

రచనలు పంపవలసిన చిరునామా

**ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ, 27-31-11, గవర్నర్‌పేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002**

మెయిల్ : **ikyopadhyaya1975@gmail.com**

ఉద్యమవార్తలు

# సదస్సులు - సమావేశాలు

## శ్రీకాకుళం

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టండి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దుర్మార్గమైన ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని, వాటిని ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని యుటియఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ప్రస్తుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు.

ఫిబ్రవరి 23న మందస మండలం హరిపేరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు – మన కర్తవ్యం" అనే అంశంపై సదస్సు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు అధ్యక్షతన జరిగింది. సదస్సులో ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

సదస్సులో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం (ఎన్ఇపి) ద్వారా ప్రభుత్వ విద్యారంగం ప్రైవేట్‌పరం చేయడాన్ని యుటియఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న దన్నారు.

సదస్సులో మార్చి 3న జరిగే ఉపాధ్యాయుల మహార్యాలీ పోస్టరు, కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు.

సదస్సులో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు, రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా సహాధ్యక్షులు లండ బాబూరావు, బి.ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శులు జి.కోదండరావు, జి. సత్యవతి, బి.ఓంకార్, పి.వేణుగోపాల్, సోంపేట ఎంఇఓ జోరాదు. ఉన్నత పాఠశాల హెచ్ఎం తారకేశ్వరరావు, మాజీ ఎంఇఓ బాబూ రావు, మందస మండల శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బమ్మిడి కృష్ణా రావు, జి.రమేష్, యుటియఫ్ పూర్వ జిల్లా కార్యదర్శులు ఎస్.వెంకట రావు, గుంట కేశవరావు, బళ్ళ చిట్టిబాబు, జి.ప్రకాష్, ఆర్.సుశీల, ఎల్వి చలం, మండల నాయకులు జి.రమేష్, ఎన్.రాజా రావు, కె.సోమేశ్వరరావు, జి.చంద్రశేఖర్, జి.రాజు, టి.సోమేశ్వర రావు, పి.కొండలరావు, ఆర్.పరమేశ్వరరావు, కె.మాధవరావులు పాల్గొన్నారు.

### ర్యాలీ-బహిరంగ సభను విజయవంతం చేయండి

**రాజాం :** యుటియఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రాంతీయ కార్యవర్గ సమావేశం జిల్లా కార్యదర్శి పక్కివాసు అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజాంలో జరిగింది. ముఖ్య వక్తలుగా పాల్గొన్న జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ డిఏ బకాయిలు చెల్లించాలని, పిఆర్‌సి 55% ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్స్‌తో జిల్లా కేంద్రంలో మార్చి 3వ తేదీన జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మజ్జి పైడి రాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి.గౌరీశ్వరరావు, రాజాం మండల అధ్యక్షులు కురటి బాల మురళీకృష్ణ, రేణుశ్రీ, రాజాం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.లూతన్నాయుడు, డి.రామారావు, సంతకవిటి అధ్యక్ష ప్రధానకార్యదర్శులు డి.కృష్ణారావు, ఎ.వెంకటప్పల నాయుడు, జి.సిగడం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.వాసుదేవరావు, దాలిరాజు, వీరఘట్టం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు స్వామి బాబు, గోవింద రావులు, రాజాం డివిజన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.చంద్రశేఖర నాయుడు, పి.మురళి, మండలాల కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## విజయనగరం

### హామీలను గాలికొదిలేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి

స్థానిక తాండ్రపాపారాయ మున్సిపల్ పాఠశాలలో యుటియఫ్ మండలాల విస్తృత కార్యవర్గ సమావేశం బొబ్బిలి ప్రధానకార్యదర్శి జి.చిట్టిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.విజయగౌరి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలముందు పాదయాత్రలో మేము అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేసి రాష్ట్రంలో ఉద్యోగ, ఉపా ధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు. కమిటీలు కాలయాపన తప్ప మరొకటి కాదన్నారు.

రాష్ట్ర నాయకులు వి.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి 29వరకు ముఖ్యమంత్రికి కార్డు క్యాంపెయిన్ చేస్తున్నామని, జిల్లా కేంద్రాలలో మార్చి 3న జరగబోవు ర్యాలీలో ఉపాధ్యాయులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో వై.స్వామినాయుడు, సీనియర్ నాయకులు పి.మధు, కేశవరావు, బొబ్బిలి, రామభద్రపురం, తెర్లాం, మక్కువ, సీతానగరం మండలాల నాయకులు బి.రమేష్, మురళి, వేణు, సత్యం నాయుడు, రాధాకృష్ణ, సత్యన్నారాయణ, శంకరరావు, చంటి తదితరులు పాల్గొన్నారు.

### ఎన్ఆర్‌సి, ఎన్‌పిఆర్‌లను రద్దు చేయాలి

**బొబ్బిలి :** లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26న పౌరసత్వ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ తాండ్రపాపారాయ విగ్రహం వద్ద వేదిక కన్వీనర్ కె.విజయగౌరి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.

బహిరంగ సభకు ప్రధానవక్త హైకోర్టు అడ్వకేట్, పౌరహక్కు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొత్తూరు సురేష్‌కుమార్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేకమైన చారిత్రాత్మక పరిస్థితుల రీత్యా అస్సాంలో ఎన్ఆర్‌సిని చేపట్టారని, ఇతర రాష్ట్రాలకు ఎన్ఆర్‌సి ప్రక్రియ అవసరం లేదని అన్నారు. అన్ని ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రాలలో కుల, మత, ప్రాంతీయ భేదాలను అధిగమించి ఒక్కటిగా నిలిచి దేశాన్ని రక్షించుకోవాలని పిలుపు నిచ్చారు.

### మహిళా చైతన్యానికి కృషిచేసిన సరోజినీ నాయుడు

**రామభద్రపురం :** ప్రముఖ మహిళా నేత, భారత కోకిల సరోజిని నాయుడు జయంతి కార్యక్రమాన్ని విమెన్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో గ్లోబల్ స్కూలులో నిర్వహించారు. ఫిబ్రవరి 13న ఆమె జయంతి సందర్భంగా జాతీయ మహిళా దినోత్సవాన్ని జరిపారు.

ఈ సందర్భంగా నేషనల్ ఫోరం ఆఫ్ విమెన్ టీచర్స్ రాష్ట్ర కన్వీనర్ కె. విజయగౌరి మాట్లాడుతూ హిందూ, ముస్లింల ఐకమత్యం కోసం, స్వాతంత్రం కోసం విశేష కృషి చేసిన గొప్ప నాయకురాలని అన్నారు. కో-కన్వీనర్ శ్రీదేవి, హైమావతి, సుబ్బలక్ష్మి, కృష్ణ వేణిలు మాట్లాడుతూ మంచి రచయిత్రి, గాయని అని అన్నారు. అందుకే ఆమెను భారత కోకిల అనే బిరుదునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్వప్న, శ్రీదేవి, సుజాత, లక్ష్మి, సావిత్రి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

### మహిళా చైతన్యంతోనే సమాజాభివృద్ధి

**బొబ్బిలి :** సంస్థానం హైస్కూలులో బొబ్బిలి డివిజన్ మహిళా టీచర్ల సదస్సు మార్చి 1న ఆ సంఘం కో-కన్వీనర్ ఎం.జ్యోతి అధ్యక్షతన జరిగింది. సదస్సులో బొబ్బిలి కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి పి.మంగకుమారి మాట్లాడుతూ మహిళా హక్కులపై మహిళలు అవగాహన పెంచుకుని సమాజాన్ని చైతన్య వంతులను చేయాలని పిలుపునిచ్చారు.

యుటియఫ్ రాష్ట్ర నాయకులు, నేషనల్ ఫోరమ్ ఆఫ్ విమెన్ టీచర్స్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి, ప్రముఖ న్యాయవాది చందాన సూర్యనారాయణ, యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజామణి, యుటియఫ్ మహిళా విభాగం కన్వీనర్ వి.రాధాభవాని, ప్రముఖ సామాజిక, సాహితీ సంస్థ అధినేత ఎం.రామారావు నాయుడు, ఐద్వా జిల్లా నాయకులు పుణ్యవతి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర నాయకులు వి.ప్రసన్న కుమార్, విమెన్ టీచర్స్ ఫోరం కన్వీనర్ కస్తూరి, యుటియఫ్ జిల్లా నాయకులు పి.మధు, రమేష్, పకీరు నాయుడు, కె.జి.బి.వి. ఎస్ఓ స్వప్న, శారదారాణి, ఉష, రాంబాబు, చిట్టిబాబు, జెవివి జిల్లా నాయకులు పి.సత్యంనాయుడు, జి.శ్రీనివాస్, పద్మావతి, వెంకట లక్ష్మిలు పాల్గొన్నారు. వ్యాస రచన పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

తూర్పుగోదావరి

### సిపిఎస్ రద్దు, పిఆర్‌సి & పెండింగ్ డిఏల సాధనకై కార్డ్ క్యాంపెయిన్

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేస్తామని చెప్పి ఇప్పుడు కమిటీలతో కాలయాపన చేస్తున్నారని ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు విమర్శించారు. ఫిబ్రవరి 16న కాకినాడ యుటియఫ్ కార్యాలయంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు యస్.జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశానికి హాజరై ఐ.వి. మాట్లాడారు. ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ కార్డ్ క్యాంపెయిన్ లాంఛనంగా ఎమ్మెల్సీ ఐ.వి. ప్రారంభించారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్.ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు మాట్లాడుతూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ మార్చి 3న జిల్లా కేంద్రాలలో ర్యాలీలు, సభలు నిర్వహించాలని పిలుపునిచ్చిందని దీనిని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు, యుటియఫ్ జిల్లా బాధ్యులు టి.వి.జి.జి.ఆర్.ఆర్.చక్రవర్తి, పెంకె వెంకటేశ్వరరావు, కె.వి.వి.నాగేశ్వరరావు, జి.వి.రమణ, కె.సురేష్ కుమార్, యం.వి.సాయిరామ్, యు.వి.సత్యనారాయణ, యస్.నాగేశ్వరరావు, యస్.వీరబాబు, పి.సురేంద్రకుమార్, పి.వి.ఎన్.గణేశ్వర రావు, జె.రూపస్‌రావు, టి.దుర్గాప్రసాద్, ఎన్.గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఎస్ రద్దుకు కమిటీల పేరుతో కాలయాపన

అధికారంలోకి వచ్చిన వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ విమర్శించారు.

స్థానిక ఎంప్లాయిస్ హోమ్‌లో ఫిబ్రవరి 23న జిల్లా అధ్యక్షుడు ఎస్.జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి జి. ప్రభాకరవర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పిఆర్‌సి అమలు జాప్యంతో తీవ్రంగా నష్టపోతున్నామని వాపోయారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల కరువు భత్యం (డిఏ) వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ డి.వి.రాఘవులు డిమాండ్ చేశారు. పిఆర్‌సి, పెండింగ్ డిఏల సాధనకై మార్చి 3వ తేదీన కాకినాడలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో విజయగౌరి, చక్రవర్తి, నగేష్, జివి రమణ, కె.సురేష్‌కుమార్, పి.సురేంద్రకుమార్, యువి సత్యనారాయణ, ఎస్.నాగేశ్వరరావు, టి.దుర్గాప్రసాద్, వై.మురళీమోహన్, కె.కృష్ణ, సిహెచ్.సూరిబాబు, బి.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

### మహా ర్యాలీ - బహిరంగం సభ

**గంగవరం :** తూర్పుగోదావరి జిల్లా గంగవరం ఏజెన్సీ మండలంలో మార్చి 3వ తేదీన జరిగే "మహా ర్యాలీ - బహిరంగ సభ" జయప్రదం చేయాలని మండల ఉపాధ్యాయ మిత్రులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో గంగవరం (ఏజెన్సీ) మండల శాఖ అధ్యక్షులు పి.రాంబాబు, ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, సిపిఎస్ కమిటీ చైర్మన్ ఎల్.రుక్మిణి దేవి, సిపిఎస్ కమిటీ సభ్యులు మరియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణ పాల్గొన్నారు.

### అవినీతిపై రాజీలేని పోరాటమే యుటియఫ్ వైఖరి

అవినీతిపై రాజీలేని వైఖరి, పోరాట పంథాయే యుటియఫ్ మార్గమని ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీన పిఠాపురం సిఐటియు ఆఫీసులో జరిగిన క్యాడర్ క్లాసులలో ఉపాధ్యాయ ఉద్యమంలో యుటియఫ్ విశిష్టత అనే పాఠాన్ని ఆమె బోధించారు. విద్యారంగం సవాళ్ళు అనే అంశాన్ని జిల్లా కార్యదర్శి కె.సురేష్‌కుమార్, ఉపాధ్యాయ

ఉద్యమంలో అస్థిత్వ ధోరణులు అనే పాఠాన్ని జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఐ.ప్రసాదరావు, సర్వీస్ మేటర్స్ అంశాన్ని జిల్లా కార్యదర్శి ఇ.వి.యస్.యస్.ఆర్.ప్రసాదరావులు బోధించారు. ఈ క్యాడర్ క్లాసులకు పిఠాపురం రూరల్, పిఠాపురం టౌన్, యు.కొత్తపల్లి, గొల్లప్రోలు శాఖల నుండి గుర్తించిన కార్యకర్తలు హాజరైనారు. క్లాసులకు ప్రిన్సిపాల్‌గా కుటుంబ సంక్షేమ పథకం జిల్లా ఉపాధ్యక్షులు కె.వి.ప్రసాద్ బాబు వ్యవహరించగా జిల్లా కార్యదర్శులు పి.వి.ఎన్. గణేశ్వరరావు, సిహెచ్.సూరిబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పశ్చిమగోదావరి

### సిపిఎస్ రద్దు చేయాలి

**ఏలూరు :** యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన ఏలూరు యుటియఫ్ కార్యాలయంలో జరిగింది. జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపిమూర్తి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను పున:రుద్ధరించాలని, బకాయి వున్న 4 డిఏలను వెంటనే విడుదల చేయాలని, 11వ పిఆర్‌సి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రం ఏలూరులో ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం, కోశాధికారి ఆర్.రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్. జగన్ మోహనరావు, ఎన్.రాంబాబు, కె.వి.అప్పారావు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.బి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శులుగా ఎం. వెంకటేశ్వరరావు, సిహెచ్.పట్టాభిరామయ్య, పి.శివప్రసాద్, టి.జె. జయకుమార్, పి.ఎస్.విజయరామరాజు, బి.బాలకృష్ణ, రాష్ట్ర కౌన్సిలర్‌లు సిహెచ్.వి.సత్యనారాయణ, సిహెచ్.కుమార్ బాబ్జి, జిల్లాలోని అన్ని మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### కార్యకర్తల వర్క్‌షాప్

**భీమవరం :** స్థానిక సిఐటియు కార్యాలయంలో యుటియఫ్ భీమవరం డివిజన్ కార్యకర్తల వర్క్‌షాపు జిల్లా కార్యదర్శి మరియు భీమవరం డివిజన్ కన్వీనర్ సిహెచ్.పట్టాభిరామయ్య అధ్యక్షతన ఫిబ్రవరి 25న నిర్వహించారు.

ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీ మూర్తి మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని, బకాయి ఉన్న నాలుగు విడతల డిఏను మంజూరు చేయాలని కోరుతూ వచ్చేనెల 3వ తేదీన ఏలూరులోని మున్సిపల్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు మహార్యాలీ, అనంతరం బహిరంగసభ నిర్వహిస్తామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.ఎస్.విజయరామరాజు, మండల నాయకులు కె.రామకృష్ణప్రసాద్, జి.అబ్రహం, పి.వి.రమణ రాజు, కె.త్రిమూర్తులు, జ్ఞానమూర్తి, టి.సురేష్, జి.రామకృష్ణం రాజు, పి.వి.సత్యనారాయణ రాజు, కె.వామనమూర్తి, 7 మండల శాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

### సిపిఎస్ కార్యకర్తల వర్క్‌షాప్

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షతన ఫిబ్రవరి 23వ తేదీన తాడేపల్లిగూడెం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్ కార్యకర్తల వర్క్‌షాప్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ రాబోయే బడ్జెట్ సమావేశాల్లో సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, డిఏ బకాయిలు చెల్లించాలనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిపిఎస్ రాష్ట్ర కన్వీనర్ పి.క్రాంతికుమార్ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన ర్యాలీ–కలెక్టరేట్ వద్ద జరిగే బహిరంగ సభను ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్.జగన్‌మోహనరావు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పి.వి.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు పి.శివప్రసాద్, సిహెచ్.పట్టాభిరామయ్య, ఏ.విక్టర్, కె.వెంకటేశ్వరరావు, ఎస్.రత్న రాజు మాట్లాడారు. సమావేశంలో జిల్లా, డివిజన్, మండల, పట్టణ సిపిఎస్ కన్వీనర్లతోపాటు జిల్లా నలుమూలలనుండి 250మంది హాజరైనారు.

కృష్ణా

### ఎన్నికల హామీని అమలు చేయాలి

**తిరువూరు :** ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఉద్యోగ, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. యుటియఫ్ మూడు మండలాల ప్రాంతీయ సమావేశం స్థానిక సత్య బి.ఇడి కళాశాలలో ఫిబ్రవరి 12న జరిగింది.

ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డితో జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.పి.మనోహర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పి.బాబురెడ్డి మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయటంలో జాప్యం సరైంది కాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేయవద్దని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై యుటియఫ్ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా తిరువూరు ఏరియాలో యుటియఫ్ బలోపేతానికి విశేష కృషి చేసిన వీరమాచినేని వెంకటరత్నం ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.అపర్ణ, జిల్లా కార్యదర్శి మచ్చా శ్రీనివాస్, కె.గంగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.ముత్తయ్య, నాయకులు ఎస్.వెంకటేశ్వర్లు, ఎం.సుధాకర్ డి. విశ్వభారతి, చంటి, రాధాకృష్ణ, వసంతరావు పాల్గొన్నారు.

### విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**విజయవాడ :** చెన్నుపాటి ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం యుటియఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ మాంటిస్సోరి ఆడిటో రియంలో ఫిబ్రవరి 19న ఘనంగా జరిగింది. గత సంవత్సరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో వివిధ సబ్జెక్టులలో నూరు శాతం ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను, నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ప్రాథమిక పాఠశాలల్లో ఎన్‌రోల్ పెంచిన ఉపాధ్యాయులను, సీనియర్, ఎస్‌జిటి ఉపాధ్యాయులను అన్ని మేనేజ్‌మెంట్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత నేడు ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి మంచి ఫలితాలు తీసుకొస్తున్నారని, వారందరికీ అభినందనలు అని పేర్కొన్నారు. విద్యారంగంలో వస్తున్న పరిణామాలు, సమస్యలు, వాటి పరిష్కారానికి కూడా ఉపాధ్యాయులు పని చేయాల్సి ఉందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల మాదిరిగా మన పట్టణ ప్రాంతాల పాఠశాలల అభివృద్ధి చెందాలని కోరారు. నగరపాలక సంస్థలో పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకనుగుణంగా పాఠశాలల సంఖ్య పెరగాల్సి ఉందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ 'అమ్మఒడి' డబ్బులు అమ్మకే దక్కాలి, అమ్మకిచ్చిన రూ. 15000/–లు కార్పొరేట్ వారికి దక్కకూడదన్నారు. నిత్యం ఉపాధ్యాయులు చైతన్యవంతంగా వుంటూ విద్యారంగం పటిష్టతకు పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.లెనిన్‌బాబు, ఎస్‌పి. మనోహర్‌కుమార్, మాజీ డివైఇఒ కె. దుర్గాప్రసాద్, నగరశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.పూర్ణ చంద్రరావు, వి.కొండలరావు, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రాంతీయ సమావేశం

**విస్సన్నపేట :** యుటియఫ్ విస్సన్నపేట, రెడ్డిగూడెం, చాట్రాయి మండలాల ప్రాంతీయ సమావేశం ఫిబ్రవరి 26న జిల్లా పరిషత్ హైస్కూల్ విస్సన్నపేట నందు యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.వీరకోటి, మూడు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

### పిఆర్‌సి వెంటనే ప్రకటించాలి

**గుడివాడ :** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాల పెంపునకు సంబంధించి పే రివిజన్ కమిటీ (పిఆర్‌సి) సిఫార్సులను వెంటనే అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అన్నారు. ఫిబ్రవరి 28న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో గుడివాడ డివిజన్ పరిధిలోని మండల శాఖల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లకు ఒకసారి ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ చేయాలన్నారు. అయితే ఇప్పిటికే సమయం మించిపోయిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు, కార్యదర్శి నీలం ప్రభాకరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షుడు టి. సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

**గుంటూరు**

### సిపిఎస్ రద్దు చేయాలి - కమిటీలతో కాలయాపన వద్దు

యుటియఫ్ గుంటూరు జిల్లా కార్యవర్గ సమావేశం గుంటూరు వైన్ డీలర్స్ హాల్లో ఫిబ్రవరి 23న జరిగింది. జిల్లా అధ్యక్షుడు పి.ప్రేమ్ కుమార్ అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిపిఎస్‌ను రద్దు చేస్తానని చెప్పిన ప్రభుత్వం కాలయాపన కమిటీలు నియమించటం తగదన్నారు. పిఆర్‌సి రిపోర్టును మూడు నెలలుగా వాయిదా వేస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సౌకర్యాలను ఆలస్యం చేయటంపై నిరసన తెలిపారు. మున్సిపల్, ఎయిడెడ్ సమస్యలపై ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, నాలుగు విడతల డిఏలు వెంటనే ప్రకటించాలని మార్చి 3వ తేదీన ర్యాలీ, బహిరంగ సభను విజయ వంతం చేయాలన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై కనీసం చర్చలకు కూడా ఆహ్వానించకపోటం తగదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థగా ఉన్న శాసనమండలిని రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించటం పొరబాటు చర్యని పేర్కొన్నారు. మార్చి 3న జరిగే ర్యాలీ, బహిరంగ సభకు పిడిఎఫ్ సంఘీభావం తెలుపుతుందన్నారు.

ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.ఎన్.కుసుమ కుమారి, ఐక్యఉపాధ్యాయ ప్రధానసంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు, జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి.విజయసారధి, సహాధ్యక్షులు బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎం.కళాధర్, ప్రచురణల విభాగం రాష్ట్ర కన్వీనర్ యం.హనుమంత రావు, జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

**ప్రకాశం**

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వం చర్చల ద్వారా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక యుటియఫ్ కార్యాలయంలో ఫిబ్రవరి 23న జిల్లా కార్యవర్గ సమావేశాన్ని అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.రవి, ఓ.వీ. వీరారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సిఏఏ చట్టాన్ని రద్దు చేయాలని, రాష్ట్రంలో ఎన్‌పిఆర్‌ను నిలుపుదల చేయాలని తెలిపారు.

యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ 2018 జులై ఒకటో తేదీ నుండి ఉద్యోగులకు రావాల్సిన పిఆర్‌సి 18 నెలల గడిచినా అమలు కాలేదని, నాలుగు విడతల కరువు

భత్యం నేటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని నిరసిస్తూ సిఎంకు కార్డు క్యాంపెయిన్ ద్వారా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేస్తామని, అలాగే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని మార్చి 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, కె.వెంకటేశ్వర్లు, జి.ఉమ, కె.లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి, సీనియర్ నాయకులు టి.నారాయణరావు, జి.శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

### పిఆర్‌సి వెంటనే అమలు చేయాలి

**కొత్తపట్నం** మండల విద్యా చైతన్య సదస్సు కొత్తపట్నంలోని వాసవి కళ్యాణ మండపంనందు ఫిబ్రవరి 2న జిల్లా కార్యదర్శి చిన్నస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు స్వాతంత్ర సమర యోధుడు టంగుటూరి ప్రకాశం పంతులు, యుటియఫ్ వ్యవస్థాపకులు కా॥ దాచూరి రామిరెడ్డి చిత్రపటాలకు నివాళులర్పించటంతో ప్రారంభమైనది. ఈ సదస్సును యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ఎన్ఆర్‌సిని అమలు చేయడాన్ని అప్రజాస్వామికమని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని, వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.

ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా అని, యుద్ధప్రాతిపదికన పెండింగ్‌లో వున్న ప్రాజెక్టులను పూర్తి చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వవలసిన 11వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని, 4 విడతల డిఏలను వెంటనే మంజూరు చేయాలని, ప్రభుత్వ బడులను బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు.

జిల్లా అధ్యక్షులు ఎస్.రవి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అక్రమ డెప్యుటేషన్లు రద్దు చేయాలని, నెలనెలా ప్రమోషన్లను ఇవ్వాలనీ, ఇంగ్లీషు మీడియంతోపాటు సమాంతరంగా తెలుగు మీడియంను కూడా కొనసాగించాలని కోరారు.

వైసిపి నాయకులు పి.నరసింహారెడ్డి మాట్లాడుతూ యుటియఫ్ సంఘం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని అన్నారు.

ఈ సదస్సులో జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, సహాధ్యక్షురాలు పి.రాజసులోచన, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ, ఎంఇఓ ఎం.చెంచుపున్నయ్య, జెడ్‌పిహెచ్ఎస్ కొత్తపట్నం ప్రధానోపాధ్యాయులు వై.వెంకటరావు, సీనియర్ నాయకులు టి.నారాయణ, జిల్లా కార్యదర్శులు ఉమామహేశ్వరి, ఎం.లెనీనా, రిటైర్డ్ హెచ్ఎం ఎన్.వి.ప్రసాదరావు, మండల ప్రధానకార్యదర్శి కె.హనుమంతరావు, మహిళా అధ్యక్షురాలు దెబోరా, సహాధ్యక్షురాలు శ్యామ్‌సజని, సీనియర్ మహిళా నాయకురాలు ఐ.పద్మశ్రీ, సీనియర్ నాయకులు ఎం.మాలకొండారెడ్డి, ఎస్.వి.కొండారెడ్డి, సిహెచ్.ప్రభాకర్‌రెడ్డి, ప్రాంతీయ మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కోశాధికారి కె.జయరామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

### మహిళా చైతన్య సదస్సు

ఒంగోలులోని డిఆర్ఎంఎం ఉన్నత పాఠశాలలో యుటియఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8న మహిళా ఉపాధ్యాయ ద్వితీయ చైతన్య సదస్సు విజయవంతంగా నిర్వహించబడింది. ప్రకాశం జిల్లాలోని 52 మండలాల నుండి దాదాపు 800మంది మహిళా ఉపాధ్యాయులు హాజరైనారు.

ఉదయం పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. జాతీయ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు ఎం.ప్రేమమ్మ, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఎన్ఎఫ్‌డబ్ల్యుటి జిల్లా అధ్యక్షురాలు జివిఎస్ సుబ్బరత్నం, యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకురాలు కె.ఝాన్సీలక్ష్మీబాయి ఆవిష్కరించారు.

అనంతరం సభా కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఎం.లెనినా ఆహ్వానం పలుకగా, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి.రాజసులోచన అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మహిళా ఉపాధ్యాయులు నాయకత్వ బాధ్యతల్లోకి రావాలని, తమ హక్కులను కాపాడుకుంటూనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, అన్నింట్లో సమానత్వం సాధించుటకు సంఘటితం కావాలని, విద్య కోసం సావిత్రీబాయిపూలే కృషిని గుర్తు చేశారు.

మరో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంపట్ల సామాజిక స్పృహ కలిగివుండి ఇంటి పనుల్లో సమాన బాధ్యతను కల్గి ఉండాలన్నారు. ప్రముఖ సామాజిక విశ్లేషకురాలు పిఏ దేవి మాట్లాడుతూ "మహిళలు–మారుతున్న హింసా రూపాలు" అనే అంశంపై ప్రసంగించారు.

జిల్లా విద్యాధికారి వి.ఎస్.సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, ఉపాధ్యాయులు నేర్చుకుంటూ నేర్పుతూ పిల్లలకు మంచి నడవడిక అందివ్వాలని కోరారు. రాష్ట్ర కోశాధికారి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలు నాయకత్వంలోకి రావాలని రామిరెడ్డి గారి ఆశయాలను నిలబెట్టాలని, మహిళా శక్తి పెరగాలని అన్నింటిలో ముందుండాలని ఆకాంక్షించారు.

అనంతరం డా॥ భగవాన్ మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. యుటియఫ్ మహిళా విభాగం కన్వీనర్ జి.ఉమామహేశ్వరి యుటియఫ్ మహిళా విభాగం గత రెండు సంవత్సరముల కాలంలో చేపట్టిన కార్యక్రమాలను తెలియజేశారు. ఉదయం జరుగుతున్న చైతన్య సదస్సు కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యురాలు టి.సరోజిని వందన సమర్పణ చేశారు.

మధ్యాహ్నం ఉద్యమ సదస్సును ఎన్ఎఫ్‌డబ్ల్యుటి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.హేమలత ఆహ్వానం పలకగా యుటియఫ్ మహిళా విభాగం కన్వీనర్ జి.ఉమామహేశ్వరి అధ్యక్షత వహించారు. యుటియఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎస్.రవి ఉద్యమాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని మరింతగా ముందుకురావాలని కోరారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఓ.వీ.వీరారెడ్డి మాట్లాడుతూ మహిళలు నాయకత్వంలోకి ఎదిగినప్పుడు మాత్రమే ఉద్యమాలు మరింత బలోపేతమవుతాయని అన్నారు. ఈ ఉద్యమ సదస్సులో యుటియఫ్ జిల్లా నాయకులు డి.వీరాంజనేయులు, జె.కేశవరాజు, కె.లక్ష్మీనారాయణ, కట్టా ప్రసాదు, ఎన్.చిన్నస్వామి, ఎన్.వెంకటేశ్వర రావు, యుటియఫ్ సీనియర్ నాయకులు కె.ఆదినారాయణరావు, టి.నారాయణ, ఎస్.ఉమామహేశ్వరి, డి.జ్యోత్స్నదేవి, బి.గీతాదేవిలు పాల్గొన్నారు.

ప్రజా నాట్యమండలి జిల్లా టీమ్ బాలకృష్ణ ఆధ్వర్యంలో మహిళల సమస్యలపై పాడిన చైతన్యగీతాలు చాలా ఆలోచింపచేశాయి. చివరిలో సదస్సు విజయవంతం చేయుటకు సహకారం అందించిన దాతలను సన్మానించడం జరిగింది.

**నెల్లూరు**

### ప్రభుత్వ విధానాలతో విద్యారంగం నిర్వీర్యం

రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో విద్యారంగ అభివృద్ధి కుంటుపడు తుందని ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం విమర్శించారు. మార్పుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళానికి గురి చేస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 16న నగరంలోని సుంకు చెంగన్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో యుటియఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వి.బాలసుబ్రహ్మణ్యం పాల్గొని మాట్లాడారు.

తెలుగు రాష్ట్రంలోని విద్యార్థులు తెలుగులో చదువుకునేందుకు అవకాశం లేకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎక్కువగా ఉన్నందున విద్యారంగం కుంటుపడుతోందన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ ఎన్నికలముందు సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటివరకూ పట్టించుకోక పోవడం దారుణమన్నారు. పిఆర్‌సి అమలు పరచడంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందన్నారు. ఈ సమస్యఈ ఈ నెల 28వ తేదీ వరకు పోస్టుకార్డు ఉద్యమం నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 3న అన్ని జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీ, బహిరంగ సభలు చేపడతా మన్నారు.

ప్రభుత్వం సమస్యలపై చలించేవరకూ దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల బదిలీలు వేసవి సెలవుల్లో నిర్వహించాలని కోరిన ఆయన జిల్లాలో ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల కౌన్సిలింగ్‌లో రాజకీయ జోక్యాన్ని తీవ్రంగా ఖండించారు. 15 పోస్టులకు గాను రెండు పోస్టులను డిఇఓ మినహాయించడం కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడవట మేనన్నారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తులసీరాంబాబు, కోశాధికారి వివి శేషులు, సహాధ్యక్షులు ఎం.సి.అచ్చన్న, జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర కౌన్సిలర్స్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పోస్టు కార్డుల ఉద్యమం

ఉద్యోగులు, ఉపాధ్యాయులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సమస్యలపై యుటియఫ్ నాయకులు ముఖ్యమంత్రికి పోస్టుకార్డుల ద్వారా విన్నవించేలా ఉద్యమాన్ని చేపట్టారు. సిపిఎస్ రద్దు, పిఆర్‌సి అమలు, డిఏల మంజూరు వంటి వాటిపై పాదయాత్ర, ప్రమాణ స్వీకార సందర్భంలో ఇచ్చిన హామీలను నెర వేర్చాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో సిపిఎస్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని పేర్కొన్నారు. 55% ఫిట్‌మెంట్‌తో 2018 జులై 1వ తేదీ నుంచి ఆర్థిక లాభం వర్తించే విధంగా పిఆర్‌సి ప్రకటించాలని, బకాయి వున్న 4 డిఏలు విడుదల చేసి, వీటికి సంబంధించిన నిధులు బడ్జెట్‌లో కేటాయించాలని పోస్టు కార్డుల్లో స్పష్టంగా పేర్కొన్నారు.

### ఇన్-కం-టాక్స్ రిటర్న్ శిబిరం నిర్వహణ

**వాకాడు :** నెల్లూరు జిల్లా వాకాడు యుటియఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో ఇన్-కం-టాక్స్ రిటర్న్ శిబిరం ఏర్పాటు చేసి మండలం లోని ప్రాథమిక ఉపాధ్యాయులకు ఉచితంగా ఇన్-కం-టాక్స్ రిటర్న్ తయారుచేసి ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జాలాది కిషోర్, ప్రధానకార్యదర్శి జి.కోటేశ్వరరావు, వై.శ్రీనివాసులురెడ్డి, బి.బెంజమెన్, రాజేష్‌బాబు, ఐ.మస్తానయ్య, ఎస్.ధనశేఖర్, షేక్ గౌస్ బాషా, కె.వెంకటేశ్వర్లు, ఎస్.సురేష్, షేక్ మాస్తన్, ఎన్.అబ్దుల్ కరీం, ఎ.చిరంజీవి రావు, కె.ఈశ్వరయ్య, షేక్.ఎ.కె.జిలాని, ఎస్.కె విక్రమ్, రాహుల్, సిహెచ్ గోపి తదితరులు పాల్గొన్నారు.

**చిత్తూరు**

### జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం

యుటియఫ్ చిత్తూరు జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఫిబ్రవరి 16న స్థానిక యుటియఫ్ కార్యాలయంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షులు కె.ముత్యాల రెడ్డిలు మాట్లాడుతూ 01.07.2018 నుండి పిఆర్‌సిని అమలు పరుస్తూ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

జిల్లా ప్రధానకార్యదర్శి జి.వి.రమణ మాట్లాడుతూ మార్చి 3వ తేదీన జరగబోవు ర్యాలీ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.రవిప్రకాష్, సహాధ్యక్షులు డి.నిర్మల, కె.యస్.బి.సూర్యప్రకాష్, కోశాధికారి పి. రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.పద్మజ, కె.సదాశివా రెడ్డి, జిల్లా కార్యదర్శులు పి.ఆర్.మునిరత్నం, వి.మధు, కె.శేఖర్, సి.జగన్‌మోహన్‌రెడ్డి, దండురామ చంద్రయ్య, యస్.శివారెడ్డి, బండి మధుసూదన్‌రెడ్డి, కె.హేమలత, టి.సుధాకర్ నాయుడు, యస్.శేఖర్, యన్.మణిగందన్, జి.సి.కె.ప్రసాద్, ఎస్‌పి భాషా, పి.సుధాకర్‌రెడ్డి, రెడ్డెప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### మహా ర్యాలీ - బహిరంగ సభ విజయవంతం చేయాలి

సిపిఎస్‌ను అధికారంలోకి వచ్చిన ఒక నెలలో రద్దు చేస్తామని హామీతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 8 నెలలు గడుస్తున్నా కమీటీలు వేసి, ఇతర రాష్ట్రాలలో పరిస్థితిని అధ్యయనం చేయాలని చెబుతున్నందుకు నిరసనగా మార్చి 3వ తేదీన చిత్తూరు డిఇఓ ఆఫీసు నుండి ర్యాలీ జరపాలని యుటియఫ్ ఆఫీస్ నందు ఫిబ్రవరి 23న జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 1,80,000మంది సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయు లు సిపిఎస్ రద్దు ప్రభుత్వం చేస్తుందని ఆశతో ప్రభుత్వానికి మద్ధతుగా ఉంటే నేడు నీరుగార్చే నిర్ణయాలు తీసుకొని కాలాయాపన చేయడాన్ని నిరసించారు. రాబోయే బడ్జెట్ సమావేశంలో సిపిఎస్ రద్దుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టి కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ పిఆర్‌సిని జులై 2018 నుండి అమలు చేయాలని, దానికనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు జరగాలని కోరారు. 55% ఫిట్‌మెంట్ ఉండే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని ప్రకటించకపోతే మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రాల్లో ర్యాలీ – బహిరంగ సభలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించడం జరిగిందన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే, ఉద్యోగులకు ఏమి చేయకపోవడం శోచనీయమన్నారు.

రాష్ట్ర కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ రద్దు అయ్యే వరకూ పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు సూర్యప్రకాష్, కోశాధికారి రమేష్‌నాయుడు, సీనియర్ నాయకులు జి.రాధాకృష్ణ, ఎస్.ఎస్.నాయుడు, శ్రీనివాసులు, పద్మజ, కె.శేఖర్, వి.మధు, దామోదరం శెట్టి, మునిరత్నం, బి.వి.రమణ, ఎస్.పిభాష, అక్రమ్‌భాష, ఎన్.శేఖర్, మణిగండన్, జి.సి.కె.ప్రాసద్, బిర్లా నాయుడు, ప్రసూనాంబా, బండి మధుసూదన రెడ్డి, ఎ.క్రిష్ణమూర్తి, జి.రెడ్డెప్ప నాయుడు, దాసరి మునెయ్య, ఇ.సుధాకర్, ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**కడప**

### జిల్లా కేంద్రంలో జరిగే మహా ర్యాలీ బహిరంగం సభను జయప్రదం చేయండి

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు జులై 2018 నుండి 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి అమలు చేయాలని, బకాయి ఉన్న 4 డిఏలను సిపిఎస్ రద్దును ప్రకటించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 23న యుటియఫ్ కడప జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వచ్చే బడ్జెట్ సమావేశాల్లో సిపిఎస్ రద్దు, పిఆర్‌సి కొరకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మార్చి 3న ర్యాలీ, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యుటియఫ్ కార్యకర్తలను, నాయకులను కోరారు. ఫిబ్రవరి 19వ తేదీన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, సహాధ్యక్షులు క్రిష్ణారెడ్డి, రూతు ఆరోగ్యమేరి, కోశాధికారి మస్తానయ్య, జిల్లా కార్యదర్శులు మహేష్‌బాబు, గంగాదేవి, రామాంజనేయులు, రవికుమార్, శశిధర్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ, సిపిఎస్ కన్వీనర్ మురళి, దావుద్దీన్, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు. ఫిబ్రవరి 25వ తేదీన కార్పొరేషన్ బాలుర ఉన్నత పాఠశాలలో కార్డు క్యాంపెయిన్ నిర్వహించారు.

### బయోమెట్రిక్ భయాలను తొలగించండి

ఉపాధ్యాయుల్లో నెలకొని ఉన్న బయోమెట్రిక్ భయాలను తొలగించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ కోరారు. ఫిబ్రవరి 20న యుటియఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికి బయోమెట్రిక్ యంత్రాలు నాసిరకంగా ఉండి ఉపాధ్యాయులకు హాజరు నమోదులో ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులను తొలగించిన తరువాతే బయోమెట్రిక్‌తో జీతాలకు అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, కార్యదర్శులు మహేష్‌బాబు పాల్గొన్నారు.

**కర్నూలు**

### సిపిఎస్ రద్దు చేయాలి

సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ అన్నారు. ఫిబ్రవరి 23న కేకే భవన్‌లో జరిగిన ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిఆర్‌సితో పాటు పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డిఏను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటియఫ్ జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జె.ఎల్లప్ప, జె.సుధాకర్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రాంతీయ సమావేశం

**డోన్ :** డోన్ డివిజన్ ప్రాంతీయ కార్యాలయం లో డోన్ మండల శాఖ అధ్యక్షుడు ప్రసాదరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ర్యాలీ–బహిరంగ సభ పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్.ఎస్.బాబు, ప్యాపిలి మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి, ప్రధానకార్యదర్శి మరియు జిల్లా సిపిఎస్ కమిటీ కన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి లతీఫ్ సీనియర్ నాయకులు మాణిక్యంశెట్టి, కనకరాజు, నాగలక్ష్మయ్య, సర్వజ్ఞమూర్తి, రామమూర్తి, వెంకటేశ్వర్లు, సంజీవరాయుడు, ఖలీల్, అంజనప్ప, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**అనంతపురం**

### ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

యుటియఫ్ జిల్లాకార్యవర్గ సమావేశం ఉపాధ్యాయ భవన్, అనంతపురంనందు జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్రారెడ్డి అధ్యక్షతన ఫిబ్రవరి 23న జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్టాడుతూ అధికారము వచ్చిన నెలరోజుల్లోగా సిపిఎస్ రద్దు చేస్తామని, ఉద్యోగులకు పిఆర్‌సి ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారంకాక మిగిలిపోగా అనేక ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి వుండేది. కొత్త ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కారం చేస్తుందని, లక్షలాదిమంది ఎదురు చూశారు. ఇప్పటి కైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి చొరవ తీసుకుని ఆయనిచ్చిన మేనిఫెస్టోలోని హామీలను అమలు చేయాలన్నారు. జనవరితో కలిపి 4 విడతల డిఏ బకాయిలను విడుదల చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, పిఆర్‌సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 3వ తేదీన జిల్లా కేంద్రంలో ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 'అమ్మఒడి' పథకం డబ్బులు అమ్మకే చెందాలని నినాదంతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు తల్లిదండ్రు లను విస్తృత ప్రచారం చేపట్టబోతున్నామని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.జయ చంద్రారెడ్డి, ఎస్.వి.వి.రమణయ్య, గౌరవాధ్యక్షులు కె.నాగేంద్ర, సహాధ్యక్షులు సరళ, కోశాధికారి కోటీశ్వరప్ప, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, సి.కె.నాగేంద్రబాబు, జిల్లా నాయకులు రామప్ప చౌదరి, రఘురామయ్య, ప్రమీళ, మోహన్‌బాబు, సుధాకర్, ఈశ్వరయ్య, దేవేంద్రమ్మ, లింగమయ్య, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కొరకు ప్రచారోద్యమం

యుటియఫ్ జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎస్.జయచంద్రారెడ్డి, ఎస్.వి.వి. రమణయ్య, నాగేంద్ర, కోటీశ్వరప్పలు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు కొరకు యుటియఫ్ ఆధ్వర్యంలో ప్రచారోద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 29 వరకు పోస్టు కార్డుల ద్వారా నిరసన తెలపాలని, మార్చి 3న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు. బహినంగ సభ నిర్వహిస్తున్నామన్నారు.

### ఉచితంగా ఇన్-కం-టాక్స్ రిటర్న్స్

**ఉరవకొండ :** యుటియఫ్ ఉరవకొండ ప్రాంతీయ కార్యాలయం నందు 2019-20 సం॥నిగాను ఇన్-కం-టాక్స్ అసెస్మెంట్ ఉచి తంగా చేయు కార్యక్రమం జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, ఆఫీస్ సెక్రటరీ బండయ్య మరియు 3 మండలాల నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాగరాజు, రఘు శ్రీధర్, శ్రీనివాసులు, దస్తగిరి, నరసింహులు, రాజశేఖర్, మైలార్ లింగ, [illegible] తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"కు** పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ

## ఇది ఉద్యమ కరదీపిక

**- చెరుకూరి అంజనరావు,**
**టి.పి.గూడూరు, నెల్లూరు జిల్లా**

ఐక్యఉపాధ్యాయ పత్రిక .... ఇది ఉద్యమ కరదీపికా
ఎర్రని జండాకు అజెండాగా మారి
ఉద్యమ పోరాటాలను ఉప్పెనలా మారుస్తూ
జిఓ లను, జంత్రీలను జరజరమని అందిస్తూ
కానేరని అంశంపై, నిప్పుకణికలనే చిందిస్తూ
వర్తమాన విషయాలను విపులంగా చర్చిస్తూ
నిరంతరం తనవంతుగా విజ్ఞానం అందిస్తూ
సాగిపోవు పత్రిక.... ఉపాధ్యాయ మైత్రిక
ఐక్యఉపాధ్యాయ పత్రిక.... ఇది ఉద్యమ కరదీపిక.

అరుణోదయ రంగుల్లో అక్షర ఫిరంగులు
పాఠకుల మనస్సుల్లో స్ఫూర్తినే నింపగా
లక్షలాది ఉపాధ్యాయులు ఉద్యమానికేగగా
సాధించమా ఏదైనా త్యాగధనుల సాక్షిగా
సమస్యల సాధనలో సాటిలేని పత్రిక
చెన్నుపాటి ఆశయాల సమరాంగణ వేదిక
ఐక్యఉపాధ్యాయ పత్రిక... ఇది ఉద్యమ కరదీపిక
బతకలేని బడిపంతులు బానిసత్వాన్ని తెంచి
భవిష్యత్తుకు తను అండగా భరోసానే పెంచి
ఐక్యఉద్యమాలతో అరుణోదయ కిరణమై
సమస్యల చీకట్లను చీల్చివేయు ఖడ్గమై
నడిపించెను ఈ పత్రిక మా నడుమ పూలదారమై
కదిలించదా నా పత్రిక మా కదలికలో ధైర్యమై
ఐక్యఉపాధ్యాయ పత్రిక .... ఇది ఉద్యమ కరదీపిక

## పాఠకుల అభిప్రాయాలు

### చాలా విషయాలు తెలుసుకున్నాం

ఐక్యఉపాధ్యాయ ఫిబ్రవరి నెల ద్వారా చాలా విషయాలు తెలుసుకున్నాము. సంపాదకీయం 'కేంద్రబడ్జెట్' గురించి వివరంగా వ్రాశారు. కె.ఎస్.ఎస్.ప్రసాద్ "నూతన పెన్షన్ విధానం"లో ఉన్న ఉద్యోగుల సందేహాలు నివృత్తి చేశారు. ఎస్‌పి మనోహర్‌కుమార్ "అసర్ రిపోర్టు"పై వ్రాసిన వ్యాసం బాగుంది. "సిఏఏ, ఎన్‌ఆర్‌సి, ఎన్‌పిఆర్"పై వెంకట్రావు చక్కగా వివరించారు. దానిని మనందరం వ్యతిరేకించాలి. "సైన్స్ సామాన్యులకు అందుబాటులో ఉండాలని, దానికోసం సైన్సు అభిమానులు కృషి చేయాలని" వ్రాసిన వ్యాసం ఎన్.వెంకటేశ్వర్లుకి ధన్యవాదాలు.

**– జి.రామకృష్ణరాజు, కాళ్ళ, పశ్చిమగోదారి**

ఉద్యమవార్తలు

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

శ్రీకాకుళం

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**సాలూరు :** మండల ఉపాధ్యాయుల సమస్యలపై విద్యాశాఖాధికారి వి.మల్లేశ్వరరావుకు సాలూరు యుటియఫ్ నాయకులు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజమణి, మండల ప్రధాన కార్యదర్శి మన్మధరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈశ్వరమ్మ, మేరీగోల్డ్, మధుసూదనరావు, జగదీష్, మండల సహాధ్యక్షులు సత్యన్నారాయణ, యుటియఫ్ ఉపాధ్యాయులు అశోక్ కుమార్, సూర్యనారాయణ, శారా గ్రేస్, లలితకుమారి, సావిత్రి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం

### డాక్యుమెంట్ల అప్‌లోడ్ బాధ్యత ఎస్‌టిఓలదే



ఇన్-కం-టాక్స్‌కి సంబంధించి నెలవారీ జీతాల బిల్లులతో ఉపాధ్యాయుల యొక్క అన్ని డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయమని కొంతమంది ఎస్‌టిఓలు ఇబ్బంది పెడుతున్నారని, డాక్యుమెంట్లు వెరిఫై చేసే బాధ్యత డిడిఓలదే తప్ప ఎస్‌టిఓలది కాదని డిప్యూటీ డైరెక్టర్, ఖజానాశాఖ, విజయనగరం వారిని కలిసి యుటియఫ్ విజయనగరం జిల్లా శాఖ ప్రాతినిధ్యం చేయడం జరిగింది. వెంటనే డిడిఓ డైరెక్టర్‌తో మాట్లాడి ఎస్‌టిఓలకు ఆదేశాలు ఇస్తామని తెలియజేశారు.

కృష్ణా

### ప్యానెల్ సీనియార్టీ లిస్టులు విడుదల చేయాలి

జిల్లాలో ఉపాధ్యాయుల ప్యానెల్ సీనియార్టీ లిస్టులు విడుదల చేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి.సత్య నారాయణమూర్తికి ఫిబ్రవరి 14న యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.లెనిన్‌బాబు, ఎస్‌పి మనోహర్‌కుమార్ వినతి పత్రం అందజేశారు.

జిల్లా కలెక్టర్ వెంటనే ప్యానెల్ సీనియార్టీ జాబితాలు ఇవ్వమని జిల్లా విద్యాశాఖాధికారులకు సూచించినప్పటికీ నేటికీ జాబితాలు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. లేకుంటే యుటియఫ్ ప్రత్యక్ష చర్యకు దిగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శి డి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు

### నెలవారీ భవిష్యనిధి వెంటనే చెల్లించాలి



2019-20 అకడమిక్ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉద్యోగ, ఉపాధ్యాయులకు భవిష్యనిధి నెలవారీ చందా (జెడ్‌పిపిఎఫ్) ఇంతవరకు జమకాలేదని మార్చి 3వ తేదీ లోపల సమస్య పరిష్కారం కాని యెడల జిల్లా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని జిల్లా పరిషత్ సిఇఓకు నోటీసు ఇవ్వటం జరిగింది.

అలాగే డిఇఓ కార్యాలయంలో నెలవారీ పదోన్నతులు తదితర సమస్యల పరిష్కారం చేయాలని ధర్నా నోటీసు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.ముత్యాలరెడ్డి, జి.వి.రమణ, జిల్లా కార్యదర్శులు పి.సుధాకరరెడ్డి, కె.శేఖర్, దండు రామచంద్రయ్య, రెడ్డెప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**గమనిక :** యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ' మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా/మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.

# ప్రభుత్వ ఉత్తర్వులు

### మనబడి 'నాడు-నేడు' కార్యక్రమానికి నిధులు విడుదల

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education Department – Administrative sanction accorded for an amount of Rs.100,00,00,000/- ( Rupees One Hundred Crores only) towards implementation of the new scheme MANA BADI: NAADU NEDU during the Financial Year 2019-2020 adjustment to Green channel PD Account - Orders – Issued.

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

**G.O.Rt.No. 21** **Dated: 07-02-2020**

**Read the following:-**

1. From the CSE.(FAC), A.P., Lr.Rc.No.1054626/DC/2019, Dt:18.12.2019.
2. G.O.Rt.No.33, Finance (FMU-S. E) Dept, dated.05.01.2020.
3. G.O.Rt.No.9, School Education (PROG.I) Dept. dt:10.01.2020.
4. From the SPD, APSS, Lr.Rc.No.CAO/APCSE/2020, dt.20.1.2020
5. G.O.Rt.No.302, Finance (FMU-S. E) Dept, dated.07.02.2020.

***

**ORDER:**

In the reference 3rd read above, Government has accorded an Administrative Sanction to the Commissioner of School Education, A.P. for an amount of Rs.100,00,00,000/- ( Rupees One Hundred Crores only) from the BE provision 2019-2020 towards meeting the expenditure for implementation of the new scheme MANA BADI: NAADU NEDU during the Financial Year 2019-2020.

2. In the reference 4th read above, the SPD, AP Samagra Shiksha has requested to revise the BRO issued in the reference 2nd read above, duly adjusting the funds to SPD, APSS Green Channel PD account instead of DV Bills.
3. In the reference 5th read above, Finance Dept. have issued Budget Release Order for an amount of Rs.100,00,00,000/- ( Rupees One Hundred Crores only) from the BE provision 2019-2020 towards meeting the expenditure for implementation of the new scheme MANA BADI: NAADU NEDU during the Financial Year 2019-2020 adjustment to green channel PD Account 8448-00-110-16-12-002 – Mana Badi Naadu Nedu - 001.
4. In pursuance of the Budget Release Order issued by Finance Department, Government hereby cancelled the orders issued in the reference 3rd read above and accord an Administrative Sanction to the Commissioner of School Education, A.P. for an amount of Rs.100,00,00,000/- (Rupees One Hundred Crores only) from the BE provision 2019-2020 towards meeting the expenditure for implementation of the new scheme MANA BADI: NAADU NEDU during the Financial Year 2019-2020 adjustment to Green Channel PD Account 8448-00-110-16-12-002 – Mana Badi Naadu Nedu – 001 under the following head of accounts:

   42020120211062 10217
   
   42020120211065 20521

5. The Commissioner of School Education, A.P. / the State Project Director, A.P. Samagra Shiksha shall take necessary action in the matter accordingly and submit progress of the utilization of funds to Government from time to time.

**(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF A.P.)**

**B.RAJSEKHAR**

**PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

***

### 'నాడు-నేడు' కార్యక్రమానికి నిధులు విడుదల

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

School Education Department – Budget Estimates -2019-20 - Administrative sanction accorded for an amount of Rs.300,00,00,000/- ( Rupees Three Hundred Crores only) towards implementation of the new scheme MANA BADI: NAADU NEDU during the Financial Year 2019-2020 adjustment to Green channel PD Account - Orders – Issued.

**SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT**

**G.O.Rt.No. 22** **Dated: 07-02-2020**

**Read the following:-**

1. From the SPD, APSS, e-File No. ESE02/488/2019-DEE-DESIGN-CSE, dt.18.1.2020.
2. G.O.Rt.No.303, Finance (FMU-S.E) Dept, dated.07.02.2020.

***

**ORDER:**

In the reference 1st read above, the State Project Director, Samagra Shiksha has requested the Government to issue BRO for an amount of Rs.300.00 crores and adjust the funds in the Green Channel PD account of the Sate Project Director, APSSS, Vijayawada towards Mana Badi: Naadu-Nedu for the year 2019-2020, so as to utilize the amount.

